VISALANDHARA Phone 6376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

7025 30

సంపుటి 16, సంచిక 342 | విజయవాడ 7—3—1967 మంగళవారం [4 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

అరుణా యాత్రా స్పెషల్ వారి

సంపూర్ణ ఉత్తరదేశయాత్ర (టూరిస్టుబస్సులో)

12-4-67 తేదీ సాయంకాలం 5 గం॥ లకు విజయవాడ, దుర్గా అగ్రహారంనుండి బయలుదేరును.

30 రోజులకు 2 పూట్ల భోజనంతో టిక్కెట్టు 1 కి రు. 250-00

3 సం॥ దాటి 10 సం॥లోపు పిల్లలకు అర్ధచార్జీయగును.

ఈ యాత్రలో హైద్రాబాదు, భద్రాచలం, అజంతా, ఎల్లోరా, నాసిక్, బొంబాయి, ఉజ్జయిని, ఆగ్రా, మథుర, బృందావన్, ఢిల్లీ, హరిద్వార్, అయోధ్య, అలహాబాదు, కాశీ, గయ, కలకత్తా, పూరీ మొదలగునవి చూచేలవకాశములదు.

వెంటనే వివరములకు సంప్రదించండి ఆర్గనైజరు.

కూచిమంచి సూర నారాయణమూర్తి.

దుర్గా అగ్రహారం — విజయవాడ-2

కేరళలో వామపక్ష ఐక్యసంఘటన ప్రభుత్వ పదవీస్వీకారం

రాష్ట్రంలో పలుమాసాలుగా కొనసాగిన గవర్నర్ పరిపాలనకు ఇంతటితో స్వస్తి

మద్రాసురాష్ట్రంలో డి.యమ్.కె మంత్రివర్గం ఛధ్యతల స్వీకరణ

మద్రాసు, మార్చి 6

మద్రాసు రాష్ట్రంలో శ్రీ అన్నాదురై ముఖ్యమంత్రిగా 9 మంది సభ్యులతో ద్రవిడమున్నేత్ర జగం మంత్రివర్గం నేటి ఉదయం ప్రమాణ స్వీకారం చేసింది. దీనితో ఈ రాష్ట్రంలో గత 20 ఏండ్ల కాంగ్రెస్ గుత్తాధిపత్యానికి స్వస్తి జరిగింది

రాష్ట్రంలో ప్రధాన సమస్య అయిన ఆహార సమస్యా పరిష్కారాన్ని తన మంత్రివర్గం తొలుత కృషి చేయగల ముఖ్య మంత్రి శ్రీ అన్నాదురై ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై, తదితర మంత్రివర్గ సభ్యులచేత, రాష్ట్ర గవర్నర్, సర్దార్ ఉజల్‌సింగ్, నేటి ఉదయం రాజాజీభవనంలో ప్రమాణస్వీకారం చేయించారు

వారు తమిళంలో ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ ఉత్సవానికి స్వతంత్రపార్టీ నాయకుడు, శ్రీ రాజగోపాలాచారి తదితర ప్రముఖులు హాజరయినారు.

రాష్ట్ర గవర్నర్ ఉజల్‌సింగ్ ప్రమాణ వచనాలను మొదట ఇంగ్లీషులో చదివారు, తర్వాత, ముఖ్యమంత్రి అన్నాదురై, మిగతా మంత్రులుతమిళభాషలో ప్రమాణ వచనాలను చదివారు.

అన్నాదురై తర్వాత నెడుంచెళియన్, కరుణానిధి,నెడుంచెళియన్,గోవిందరాజులు, శ్రీమతి సత్యవాణిముత్తు, శ్రీ ఎన్.మాధవన్, శ్రీ సాదిక్‌బాషా, శ్రీ ఎడప్పాడి పళనిస్వామి ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకారం తర్వాత మంత్రులు రాష్ట్రగవర్నర్‌తో కరచాలనం చేశారు.

స్వాతంత్ర్యానంతరం మద్రాసులోకాంగ్రెసేతర ప్రభుత్వం మొట్టమొదట ఇవ్వబడుతుంది. రాజాజీ భవనంలో ప్రమాణ స్వీకారం జరగడం మొదటి యిదే ప్రథమం.

ఈ సందర్భంగా అనేక మంది ప్రజలు, రాజాజీ భవనానికి హాజరయ్యారు. డి. యం. కె. నాయకులు రాజాజీ భవనానికి రావడంతో ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ప్రమాణస్వీకారం తర్వాత గవర్నర్‌తో మంత్రులు టీ తీసుకున్నారు.

తర్వాత ముఖ్యమంత్రి అయిన అనుచరులు ప్రభుదేవతలతో కూర్చునివున్న రాజగోపాలాచారివద్దకు వెళ్ళి ఆయన ఆదేశాలను, ఆశీర్వచనాలు పొందారు. రాజాజీ తన హస్తాన్ని వారిపైపుంచి ఆశీర్వదించారు.

రాజాజీభవనం నుండి అన్నాదురై ఆయన సహచరులు సచివాలయానికి వెళ్ళారు.

విజయోత్సవదినం

డి. యం. కె. పార్టీ నేడు విజయోత్సవ దినం జరుపుకుంటున్నది, బాలబాలికలకు మిఠాయిలు పంచిపెడు తున్నారు. డి.యం.కె. నాయకుల ఆదేశానుసారం యితర పార్టీలకు వ్యతిరేకంగా యే ఒక్కచోటా సభలు యివ్వలేదు.

పత్రికాగోష్ఠి

తన మంత్రివర్గం ప్రథమంగా, ఆహార సమస్యను తీసుకొంటుందని, ముఖ్యమంత్రి అన్నాదురై ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రాష్ట్ర సచివాలయంలో పత్రికల వారితో ప్రసంగిస్తూ అన్నారు.

ఆదనపు మంత్రుల జాబితాను ఎప్పుడు ప్రకటిస్తారని "విలేకరులు అడుగగా, ప్రస్తుతం లేదు" అని అన్నారు.

డిప్యూటీమంత్రుల నియామకాన్ని గురించి ప్రస్తావిస్తూ, తన మనస్సులో ఒక పథకం వుందని, అవసరం వచ్చినపుడు, వారినినియమిస్తానని అన్నారు.

డిప్యూటీమంత్రులను నియమించడం పరిపాలనలో, రెండవదర్జా నాయకత్వానికి శిక్షణ యిచ్చేందుకేనని, కొంతకాలం తర్వాత తమలోని కొందరు పార్టీ పనికి వెళతారని అన్నారు. దీని అర్థం ఆయా మంత్రులు రాజీనామాలు యివ్వవలసినా అని ప్రశ్నించగా ఔను; వారు తిరిగి పార్టీపనికై వెళ్ళేటప్పుడు రాజీనామాలు యిస్తారు" అని ఆయన అన్నారు.

రాష్ట్ర సచివాలయం వద్ద కొత్తగా నియమించబడిన శ్రీ కె. దొక్కలింగం, ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. ఈయన, తిరుచినాపల్లి మేయర్‌గా చేశారు

స్వతంత్రపార్టీ నాయకులు, శ్రీ గణేశన్ ముఖ్యమంత్రికి మంత్రులకు పూల మాలలు వేశారు. శ్రీ అన్నాదురై మంత్రులను తమ తమ గదులలోనికి తీసుకు వెళ్ళారు.

శ్రీ భక్తవత్సలం ప్రభృతుల రాజీనామాలు అంగీకారం

ఇంతవరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన, శ్రీ భక్తవత్సలం, ఆయన మంత్రివర్గ సభ్యుల రాజీనామాలను, రాష్ట్ర గవర్నరు నేడు ఆమోదించారు.

రాజమండ్రిలో బియ్యం కరువు

పలుకుటుంబాలు పస్తులుంటున్న దుస్థితి

రాజమండ్రి, మార్చి 6

రాజమండ్రిలో బియ్యం కరువు అతి తీవ్రంగా తయారయ్యింది చాలా దుకాణాల్లో అసలు బియ్యం అమ్మటమేలేదు. కొన్నిదుకాణాల్లో అమ్మినా రెండు లేక మూడు కిలోల కంటె ఎక్కువ అమ్మటం లేదు ఫలితంగా చాలా కుటుంబాలకు భోజనం దొరకని పరిస్థితి ఏర్పడింది.

ప్రజలు ఎన్నివిజ్ఞప్తులు చేసినా ప్రభుత్వ పాషాణ హృదయం కరగలేదు.

బియ్యం కరువు పరిస్థితిని ఆసరాగా తీసుకొని మిల్లర్లు ప్రజల్ని నిలువు దోపిడీచేయటానికి పూనుకున్నారు. మిరక బియ్యం లాగే సన్నబియ్యం కూడా అత్యధిక ధరలకు బ్లాక్ మార్కెట్ చేస్తున్నారు.

గడచిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని రాజమండ్రి ప్రజలు ఓడించినందుకు ప్రభుత్వం ఈ విధంగా పగ సాధించుకుంటున్నదని ప్రజలు అనుమానిస్తున్నారు.

రాజమండ్రికి తగినంత బియ్యం సరుపు చేయటానికి సబ్‌కలెక్టరుకు ప్రభుత్వం అధికారాలు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీ సిద్ధాకు డాంగే అభినందన

పాట్నా, మార్చి 6

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే యీరోజు బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హాను కలుసుకొని అభినందనలు అభినందించారు.

బీహార్‌లో ఏర్పడిన కాంగ్రెసేతర ఐక్య సంఘటన ప్రభుత్వానికి శ్రీ సిన్హా నాయకుడు.

కాంగ్రెసేతర ఐక్యసంఘటన ఆమోదించిన కనీస కార్యక్రమాన్ని శ్రీ సిన్హా ప్రభుత్వం జయప్రదంగా నెరవేర్చగలదనే విశ్వాసాన్ని శ్రీ డాంగే వ్యక్తం చేశారు.

శక్తివంచనలేకుండా పనిచేస్తానని శ్రీ సిన్హా డాంగేకు హామీ యిచ్చారు.

కాంగ్రెస్ దుష్టపాలనను తుదముట్టించేందుకే పోరాటం

శ్రీ మహామాయ ప్రసాద్‌సిన్హా నేడిక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ తాను ముఖ్యమంత్రిని కావాలనే ఉద్దేశ్యంతో ఎన్నికలలో పోటీ చేయలేదనీ, బీహార్ రాష్ట్రాన్ని 20 సంవత్సరాల దుష్పరిపాలన ద్వారా కడుపుమాడటానికి గురిచేసిన కాంగ్రెస్ దుష్పరిపాలనను తుదముట్టించేందుకే ఎన్నికలలో పోరాటం సాగించామని అన్నారు.

వేలాది ప్రజలను ఉద్దేశించి శ్రీ పి. సిన్హా ప్రసంగిస్తూ "ఇదికేవలం మంత్రిపదవి కాదు. మీసమస్యలను పరిష్కరించటానికి అనుసరించవలసిన తక్షణమే ఈ పదవికి రాజీనామాచేస్తాను" అని అన్నారు.

బీహార్ ప్రస్తుతం అతి క్లిష్టమైన దశలో వున్నదని, పరిస్థితిని అదుపులోనికి తెచ్చేందుకు ప్రజల హృదయ పూర్వక సహకారం అవసరమని ఆయన అన్నారు. ఎట్టి త్యాగానైనా సిద్ధపడి ప్రజలకు న్యాయం చేకూర్చేందుకు పాటుపడతానని ఆయన అన్నారు.

శ్రీ సిన్హాకు ప్రధాని అభినందనలు

బీహార్‌లో తొలిసారిగా కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హాను అభినందిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి న్యూఢిల్లీలో మాట్లాడారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా, కార్మిక మంత్రి శ్రీ జగజీవన్‌రాం తదితరులుగా శ్రీసిన్హాను అభినందించారు.

పోలీసు కాల్పులపై న్యాయవిచారణకు బీహార్ నూతన ప్రభుత్వ నిర్ణయం

ఆందోళనోద్యమ సందర్భంగా పెట్టిన కేసుల ఉపసంహరణకు నిశ్చయం

పాట్నా, మార్చి 5

శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా నాయకత్వాన బీహార్‌లో ఏర్పడిన స్వతంత్ర పక్ష సంఘటన మంత్రివర్గం నేటి సాయంత్రము జిల్లాకేంద్ర సమావేశాలు, గత జనవరి 9 న పాట్నాలో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణకు ఉత్తర్వులు జారీచేయడానికి నిర్ణయించింది. హైకోర్టు న్యాయమూర్తి ఒకరు న్యాయ విచారణను నిర్వహించాలని నిర్ణయించారు.

అదే విధంగా ముజఫర్‌పూర్, సమస్తిపూర్‌లలో గత సంవత్సరం జరిగిన పోలీసు కాల్పులపై కూడా విచారణ జరిపించటానికి మంత్రివర్గం నిర్ణయించింది.

పాట్నాలో జరిగిన పోలీసు కాల్పుల్లో 10 మంది సుజీందిన పథకం సభలాంధ్ర పాత్రులు మరణించారు.

ఇటీవల ఆందోళనోద్యమాల సందర్భంగా విపక్ష రాజకీయ పార్టీల కార్యకర్తలపైనా, విద్యార్థులపైనా మోపబడిన కేసులను ఉపసంహరించటానికి మంత్రివర్గం నిర్ణయించుకొన్నది.

రాష్ట్రంలో ఫిబ్రవరి 5 నుండి ఆందోళనలో పుర్వ ని పే ధా జ్ఞ లను రద్దుచేయటానికి ప్రభుత్వం నిర్ణయించుకొన్నది.

విద్యార్థుల కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తానని, కనుక పాట్నా, రాంచీలలోని ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ తదితర కళాశాలలలోని విద్యార్థులు క్లాసులకు హాజరు కావాలని విజ్ఞప్తిచేసింది.

విదేశాల్లో అమెరికా కార్యక్రమాల పట్ల గట్టి అనుమానాలు

ప్రొఫెసర్ భగవతి ప్రకటన

న్యూయార్క్, మార్చి 6

ఇటీవల అమెరికా గూఢచారిణి కార్యకలాపాలకు సంబంధించిన కొన్ని సంగతులు వెల్లడికావటంతో, విదేశాల్లో అమెరికా కార్యకలాపాలు, కార్యక్రమాలపట్ల ఉన్నత వర్గాలకు చెందిన భారతీయులకు సైతం కొన్ని అనుమానాలు రేకెత్తుతున్నవని కొలంబియా యూనివర్శిటీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రముఖ భారతీయ ఆర్థికవేత్త ప్రొఫెసర్ భగవతి నిన్న యిక్కడ అన్నారు.

అమెరికన్ శాంతి వాలంటీర్లవల్లకూడా భారతీయుల్లో అనుమానాలు కల్గుతున్నవని చెప్పారు.

ఇప్పుడిప్పుడు బయటపడుతున్న రహస్యాల దృష్ట్యా, కృష్ణమేనను ఇటీవల ఎన్నికల్లో ఓడించటానికి ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం తన వద్దనున్న పి. యస్. 480 నిధుల్ని వినియోగించిందనే వార్తలను ఆధారరహితమైనవిగా తోసివేయటానికి వీలులేకపోతున్నదని చెప్పారు.

అమెరికా విదేశాల్లో ప్రారంభించే కార్యక్రమాలు, గూఢచారితర్యలకోసమేననుకుంటా నథంగా చెప్పలేకపోయినా, కాదనటానికి వీలులేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

అమెరికా సహాయ, సహకారాలవల్ల ప్రమాదం లేదని, గట్టిగానాపించే తనలాంటి వాళ్ళనైతం నోరు ఎత్తలేని పరిస్థితి ఏర్పడిందని భగవతి అన్నారు.

విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ వివాదం

పరిష్కారానికి చర్చలు

హైదరాబాద్, మార్చి 6

రామచంద్రపురం భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం కార్మిక వివాద పరిష్కారానికి మేనేజిమెంటుకు ఉద్యోగుల నడుమనికి మధ్య సంప్రదింపులు ప్రారంభమయినాయి. సంప్రదింపులుజరుపుకునే ఉద్యోగులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు.

ఈ కర్మాగారంలో సుమారు 4 వేల మంది పనిచేయు ఉన్నారు.

6 గురు సభ్యులున్న ఉద్యోగుల దళం ఒకటి నిన్నటినుంచి నిరాహారదీక్ష ప్రారంభించింది. మరో 6 గురు యీ రోజు ప్రారంభిస్తారు.

మేనేజిమెంటుతో జరిగిన సంప్రదింపుల్లో ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సుదర్శన్ పాల్గొన్నారు.

నిటి అలవెన్స్ యివ్వాలని, వేతనాలు పునర్వ్యవస్థీకరించాలని. ఉద్యోగుల కాలనీలో విద్యుత్ లేదును తగ్గించాలని పనిచేయాలని కోరుతున్నారు.

మాధవరావు అన్వారీ మృతి

హైదరాబాద్, మార్చి 5

సుప్రసిద్ధ సహకారోద్యమ నాయకుడు శ్రీ మాధవరావు అన్వారీ యీరోజు ఉదయం గుండెజబ్బుతో స్థానిక గాంధీ మెమోరియల్ ఆసుపత్రిలో మృతిచెందారు. ఆయన వయస్సు 56 సంవత్సరాలు.

ఆంధ్ర మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన

హైదరాబాద్, మార్చి 6

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా, 14 మంది సభ్యులు గల రాష్ట్ర మంత్రి మండలిచే రాజభవన్‌లో నేటి మధ్యాహ్నం రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్ళై ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ నూతన మంత్రి వర్గంలోకి నలుగురు కొత్తవారు మంత్రులు అయ్యారు. స్టేట్ మంత్రులు పుల్లూరు. తర్వాత మరి కొందరు మంత్రులను తీసుకోవచ్చునని పూహించబడుచున్నది.

ప్రమాణస్వీకారం అనంతరం తననివాస గృహంలో జరిగిన పత్రికాగోష్ఠిలో ముఖ్య మంత్రి, మంత్రుల మధ్య శాఖల పంపిణీ వివరాలను ప్రకటించారు.

శాఖల పంపిణీ ఇలా వుంది.

బ్రహ్మానందరెడ్డి (ముఖ్యమంత్రి): ప్రణాళికాశాఖ, సాధారణ పరిపాలన వ్యవహారాలు, ప్రధాన పరిశ్రమలు, విద్యుత్, ఇరిగేషన్ హోమ్, రవాణా, ఆరోగ్యం, వైద్యం వాక్స్.

శ్రీ చెన్నారెడ్డి: ఆర్థికం, విద్య.

శ్రీతిమ్మారెడ్డి: వ్యవసాయం, పశుసంవర్ధన

శ్రీ కోట రామచంద్రయ్య: భవనాలు, హౌసింగ్, పబ్లిక్ వర్క్స్, నగరాల నీటి సరఫరా.

శ్రీ టి.వి. నీలాపుయ్య: ఎక్సైజ్, మద్య నిషేధం.

శ్రీ కొండా లక్ష్మణ్: కార్మికశాఖ, సమాచారశాఖ, ప్రచారం, పర్యాటకయాత్రలు.

శ్రీ వి. వి. నరసింహారావు: న్యాయశాఖ, జైళ్లు, ఎంప్లాయిమెంట్స్.

శ్రీ వి. వి. గురువయ్య: పరిశ్రమలు.

శ్రీ చెంచు రామానాయుడు: మున్సిపల్ పరిపాలన, హౌసింగ్, ఆడవులు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి: సహకార శాఖ

శ్రీ ఆర్. రామలింగరాజు: సాంఘిక సంక్షేమం, పునరావాసం.

శ్రీ యస్. నీలారెడ్డి: మద్య, చిన్న రకం ఇరిగేషన్ పనులు.

ఇంకా కొలవి మంది మంత్రివర్గంలోకి తీసుకున్న తర్వాత తరిగి శాఖల పద్దాల్లో మార్పులు చేయనున్నారని బ్రహ్మానందరెడ్డి విలేకరులతో అన్నారు.

శిస్తులు కట్టవద్దని రాష్ట్ర రైతాంగానికి స్వతంత్ర పార్టీ విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 6

భూమి శిస్తును కట్టవద్దని ఆంధ్ర ప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం రాష్ట్ర రైతాంగానికి పిలుపు యిచ్చింది.

ఆదనపు భూమిశిస్తు చట్టం చెల్లనేరదని, సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పు దృష్ట్యా, ఆసలు రైతాంగం దగ్గరనుండి ప్రభుత్వం శిస్తువసూలు చేయటానికి వీలులేదని పేర్కొన్నది.

ఆదనపు శిస్తును వసూలు చేయరాదని మాత్రం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావించి, ఆదనపు శిస్తు చట్టాన్ని ప్యాస్ చేయటంతో పాటు రివ్యూ నిబంధనలు వాటంతట అవి రద్దయి పోయాయనీ అందువల్ల ప్రభుత్వానికి ఆసలు భూమిశిస్తును వసూలు చేసే అధికారం యివ్వటం లేదని కార్యవర్గం పేర్కొన్నది.

భూమిశిస్తును రద్దు చేసే విషయమై ఎన్నికల అనంతరం పరిశీలిస్తామని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పిన విషయాన్ని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ లక్ష్మన్న ప్రస్తావించి ఎన్నికల్లో మెజారిటీ రావటంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిపోయినా, స్వతంత్రపార్టీ ఊరకోదని అన్నారు.

ప్రభుత్వం వసూలు చేసిన ఆదనపు శిస్తులను తిరిగి రైతులకు యిచ్చివేయవలసిందిగా కోరుతూ తమ పార్టీ ఆందోళన చేస్తుందన్నారు.

రాష్ట్ర పి. యస్. సి. హైదరాబాద్ నగర కార్యవర్గ సమావేశం ఈనెల 5 పత్రికలకు నికింద్రాబాదులో జరిగింది.

ఆహార సమస్య ప్రభుత్వం ఎదుర్కొనే ముఖ్య సమస్యని శ్రీ నంబూద్రిపాద్

తిరువనంతపురం, మార్చి 6

శ్రీ ఇ యమ్ యస్. నంబూద్రిపాద్ నాయకత్వాన కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వం ఈ రోజు మధ్యాహ్నం 3½ గంటలకు ప్రమాణస్వీకారం చేసింది.

నంబూద్రిపాద్‌తోనూ, మిగతా మంత్రులతోనూ గవర్నర్ భగవాన్ సాహా ప్రమాణ స్వీకారం చేయించారు.

సచివాలయం, ఆవరణలోని దర్బార్ హాలులో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవాన్ని అధికార, అనధికార ప్రముఖులు, నూతనంగా ఎన్నికయిన శాసన సభ్యులు తిలకించారు.

మొదట శ్రీ నంబూద్రిపాద్, తర్వాత శ్రీమతి కె. ఆర్. గౌరి, ఆ తర్వాత మిగతా మంత్రులు ప్రమాణ స్వీకారం జరిపారు.

నూతన మంత్రివర్గ ప్రమాణ స్వీకారంతో సయుక్తసాలగా 1965 మార్చి నుంచి రాష్ట్రంలో కొనసాగిన గవర్నర్ పాలనకు స్వస్తి జరిగింది.

ప్రమాణస్వీకారోత్సవానికి చాలా ముందే వేలాది ప్రజలు సచివాలయం గేటుముందు చేరారు. ప్రమాణస్వీకారం చేయటానికి మంత్రులు వెళుతుండగా హర్షధ్వానాలు చేశారు.

ప్రమాణస్వీకారోత్సవానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, తిరుగుబాటు కాంగ్రెస్ నాయకులు శ్రీ కె. యమ్. జార్జి ప్రభృతులు హాజరయ్యారు.

ఐక్యసంఘటన మంత్రివర్గంలో నంబూద్రిపాద్‌గాక, శ్రీమతి కె. ఆర్. గౌరి, బి. కె. ఇంబిచ్‌బావా, ఎం. కె. కృష్ణన్(మార్క్సిస్టు) త్రయులు యమ్ యస్. గోవిందన్ నాయర్, టి. వి. థామస్ (కమ్యూనిస్టు) శ్రీ యులు సి. ఆర్. పురూస్, శ్రీ సి. కె. కుంజు (యస్. యస్ .పి) శ్రీ సి. హెచ్. మహమ్మద్‌కోయా, యమ్. యమ్. జురైకాల్ (ముస్లింలీగ్) శ్రీ టి. కె. దివాకరన్ (ఆర్.యస్ పి) శ్రీ పి. వెల్లింగటన్ (కె టి.పి) కె. మంజురన్ (కె. యస్. పి) పున్నారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి నంబూద్రిపాద్‌తోపాటు ఆయన 16 సంవత్సరాల కుమార్తె కూడా వచ్చారు. మంత్రులంతా కేరళ జాతీయ దుస్తులు ధరించారు.

మొదట గవర్నర్ మంత్రులతో కరచాలనం గావించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం 40 నిముషాలలో పూర్తయ్యింది.

అనేకమంది విదేశీ, స్వదేశీ విలేకరులు, సత్రికల ఫొటోగ్రాఫర్లు ఈ ఉత్సవానికి వచ్చారు.

ప్రమాణ స్వీకారం కావటంతోటే సచివాలయంలోని సమావేశ మందిరంలో మంత్రివర్గం కొంచెంసేపు సమావేశమయ్యింది.

ప్రారంభోత్సవాలకు మంత్రులచే స్వస్తి

ప్రారంభోత్సవాలు, తదితర ఉత్సవాలకు మంత్రులు వెళ్ళకుండా వుండటం శాంతనీయమని, ఆలా వెళ్ళటంవల్ల కాలమూ ధనమూ వృథా కావటమేగాక ప్రమోజనం లేదని నంబూద్రిపాద్ ఈరోజు యిక్కడ అన్నారు.

బాధ్యతల స్వీకరణ అనంతరం ముఖ్యమంత్రి తన ప్రథమత్వ విధానాల గురించి ప్రకటిస్తూ, ఒక్క కేరళలోనేగాక, మిగతా రాష్ట్రాల్లో కూడా ప్రారంభోత్సవాలకు మంత్రుల అధిక కాలం వృథా చేయడం వాంఛనీయం కాదని పేర్కొన్నారు. ఈ అలవాటు మానటానికి ప్రజల సహకారం అవసరమని చెప్పారు.

ప్రధానమైనది ఆహారసమస్య

ఆహార సమస్య ప్రభుత్వం ఎదుర్కొనే అన్ని సమస్యలకంటే ప్రధానమైనదీ, కష్టమయినదీనని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

రేషన్‌ద్వారా సక్రమంచేసే బియ్యంధరను పెంచాలనే కేంద్రప్రభుత్వ ప్రతిపాదనను తన మంత్రివర్గం వ్యతిరేకించడమేగాక, పేద ప్రజలకు చౌకగా బియ్యం సక్రమం చేయటానికి యత్నిస్తుందని హామీ ఇచ్చారు.

కేంద్రంతోపాటు డి. ఎ. కాలాన్న ఎన్. జి. ఓల కోర్కె సమంజసమైనదనీ, ఆ విషయాన్ని సాకల్యంగా పరిశీలిస్తామనీ, ఉద్యోగుల నాయకులతో సంప్రదింపులు జరిపి నిర్ణయం చేస్తామని అన్నారు.

జనవరిలో యస్. జి. వో. లపై తీసుకున్న చర్యలను ప్రభుత్వం పునఃపరిశీలిస్తుందని తెలిపారు.

మంత్రుల అవినీతి చర్యల విషయమై సంతానం కమిటీ సిఫారసులను అమలు జరపటానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

అవినీతి నిరోధానికి తీసుకునే చర్యలు ఏమిటో శాసనసభ ముందుంచడం జరుగుతుందని అన్నారు.

పున్నప్ర అమరవీరులకు కేరళ మంత్రుల పుష్పాంజలి

అలెప్పీ, మార్చి 6

కేరళలో నూతన మంత్రివర్గ సభ్యులు నేటి ఉదయం, ప్రమాణ స్వీకారానికి ముందుగా, పున్నప్ర అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వచ్చారు.

డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ దివాన్‌గావున్న రోజుల్లో తిరువాన్కూరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉధృతంగాసాగిన రైతాంగ పోరాటంలో పలువురు వీరులు తమ ప్రాణాలను బలిపెట్టారు.

ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, మంత్రులు శ్రీ ఎం.ఎన్. గోవిందన్‌నాయర్, శ్రీ టి. వి థామస్. (కమ్యూనిస్టు). శ్రీమతి గౌరీథామస్, శ్రీ కె. ఇంబిచిబావా. శ్రీ ఎం. కె. కృష్ణన్. శ్రీ టి. కె. దివాకరన్, (ఆర్. ఎస్. పి.) శ్రీ ఎం. మంజురన్ (కె. యస్. పి) పున్నప్ర క్షేత్రాన్ని దర్శించి అమరవీరుల సమాధులపై పుష్పగుచ్ఛాలుంచారు.

మహారాష్ట్ర మంత్రివర్గం పదవీ స్వీకారం

శ్రీ వి. పి. నాయక్ ముఖ్యమంత్రిగా 25 సభ్యులతో ఏర్పాటు

బొంబాయి, మార్చి 6

18 మంది మంత్రులు, 9 మంది డిప్యూటీ మంత్రులు గల మహారాష్ట్ర నూతన మంత్రివర్గం నేటిఉదయం(సోమవారం)రాజభవన్‌లో ప్రమాణస్వీకారం చేసింది.

రాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చరియన్ మంత్రులచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ వై.బి. చవాన్ ప్రముఖ పౌర, మిలటరీ అధికారులు, పారిశ్రామిక వేత్తలు తదితర అనేకమంది ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు

మహారాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా తిరిగి ఎన్నికయిన ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ తన నూతన మంత్రివర్గంలోని 25మంది సభ్యులను గత రాత్రి ఇక్కడ ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో మంత్రివర్గ జాబితాను గురించి చర్చించిన అనంతరం శ్రీ నాయక్ నేటి ఉదయం బొంబాయి తిరిగి వచ్చారు.

ప్రస్తుతం అంతమోతున్న అసెంబ్లీలో హోంశాఖను నిర్వహిస్తున్న శ్రీ డి. యస్. దేశాయి నూతన మంత్రివర్గంలో భూమిశిస్తు శాఖను నిర్వహిస్తారు.

మద్రాసులో యీ నెల 4న 9 లక్షల మూపాయలువిలువచేసే బంగారాన్ని సెంట్రల్ ఎక్సైజ్ రిసార్టుమెంటువారు స్వాధీనం చేస్తున్న ఒకకారులో నుండి స్వాధీనంచేసుకున్నారు.

హిందీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల్లో ఆంధ్రకు అగ్రస్థానం

హైదరాబాద్ మార్చి 6

హిందీ పరీక్షలకు ఎక్కువ మంది అభ్యర్థుల్ని పంపటంలో దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్ర రాష్ట్రానికే అగ్రస్థానం లభించింది.

హైదరాబాద్ హిందీ ప్రచారసభ ఆధ్వర్యాన నిన్న జరిగిన పరీక్షలకు రాష్ట్రంలో 17 వేల మందికి పైగా హాజరయ్యారు.

1966 అగస్టులో రాష్ట్రంలో జరిగిన పరీక్షలకంటే ఈ రకపు ఎక్కువ మంది హాజరయ్యారు. ఆగస్టు నాటికి 12 వేల మంది అభ్యర్థులు మాత్రమే కూడున్నారు మిగతా రాష్ట్రాల్లో ఈ రకపు అభ్యర్థులసంఖ్య తగ్గింది.

హైదరాబాద్‌లో ఈ పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసిన 11 కేంద్రాలను ప్రచారసభ కార్యదర్శి శ్రీనివాసలు లహోటి ఈ రోజు పత్రికల వారికి చూపించారు.

7-10 సంవత్సరాల వయస్సుగల పిల్లల నుంచి 40 ఏండ్లుపైబడిన పెద్దల వరకు ఈ పరీక్షలు వ్రాశారు. వీరు ఒకరి సరసన మరొకరు కూర్చుని వ్రాయటం విశేషం.

చెంచల్‌గూడా సెంట్రల్‌జైలు, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ జిల్లాలో జైలు కూడా ఈ పరీక్షలు నిర్వహించబడినాయి.

చెంచల్‌గూడా జైలులో 50 మంది యావజ్జీవిత ఖైదీలు ఈ పరీక్షలకు హాజరయ్యారు.

తప్పక చూడండి!

చేయని అపరాధాలకు శిక్షలనుభవించిన నిరపరాధుల కథ!

గౌతమిపిక్చర్స్

నిర్దోషి

—• ఒక ముఖ్యవిషయము •—

చిత్రము ప్రారంభమును తప్పక చూడవలయును

విశాలాంధ్ర

కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం

బీహార్‌లో కాంగ్రెసేతర మంత్రివర్గం శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా నాయకత్వాన పదవీ స్వీకారం చేసింది. 1937 నుండి మూడు దశాబ్దాలపాటు అవిచ్ఛిన్నంగా కాంగ్రెసు పాలన అనుభవించి, విసిగి వేసారిపోయిన బీహార్ ప్రజానీకం నేడు కొత్త పుంతలో ప్రవేశించింది.

పదవీ స్వీకారం చేసిన వెంటనే కొత్త మంత్రివర్గం రాజకీయ డిటెన్యూలందరినీ విడుదల చేసింది. వెనుకటి కాంగ్రెసు ప్రభుత్వం ప్రత్యర్థులపై మోపిన కేసులను ఉపసంహరించింది. జనవరి 5 న పాట్నాలో విద్యార్థులపై జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరుగుతుందని ప్రకటించింది.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, కాంగ్రెసుముఠా తగాదాలు పరాకాష్ఠనందుకున్న రాష్ట్రాలలో బీహార్ ఒకటి. ధాన్యం నిల్వదారులపట్ల, దొంగవ్యాపారులపట్ల కాంగ్రెసు ప్రభుత్వ పక్షపాతవైఖరి ఫలితంగా లక్షలాది ప్రజలు కృత్రిమ క్షామానికి గురై సతమతమైన రాష్ట్రం బీహార్. విద్యార్థులను, ఉపాధ్యాయులను కసాయి పోలీసులచేత కాల్చి చంపిన కాంగ్రెసు నియంతృత్వ ధోరణి, వికటాట్టహాసం చేసిన రాష్ట్రం బీహార్. అట్టి బీహార్ రాష్ట్ర ప్రజలు, నేడు కాంగ్రెసుపై తమ తీర్పు ఇచ్చారు. 311 శాసన సభ్యులుగల శాసన సభలో 172 స్థానాలకు ప్రతిపక్షాల అభ్యర్థులను గెలిపించి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని సాధ్యం చేశారు.

ప్రతిపక్షాలన్నీ కలసి మెజారిటి స్థానాలు సంపాదించుకోవడమే ఒక విజయం. కాగా, ఈ పార్టీలన్నీ కలిసి, కాంగ్రెసేతర మంత్రివర్గాన్ని నిర్మించటం, ప్రజాతంత్ర శక్తులకు మరొక విజయం.

కొత్త మంత్రివర్గంలో ఇప్పటికి 11 మంది కాబినేట్ మంత్రులు, ముగ్గురు స్టేట్ మంత్రులు ఉన్నారు. వీరిలో జనక్రాంతిదళ్‌కు చెందినవారు ముగ్గురు, సంయుక్త సోషలిస్టు పార్టీవారు ముగ్గురు, జనసంఘానికి చెందినవారు ఇద్దరు, కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు ఇద్దరున్నారు. స్టేట్ మంత్రులుముగ్గురిలో, యస్. యస్. పి. జనసంఘ్, కమ్యూనిస్టుపార్టీకి తలా ఒక స్థానం ఉంది.

ఇప్పటికి నాలుగు కాంగ్రెసేతర మంత్రివర్గాలు దేశంలో పదవీ స్వీకారం చేశాయి. పశ్చిమ బెంగాల్, బీహార్, తమిళనాడ్, కేరళ రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు గద్దెనెక్కాయి.

ఒరిస్సాలో ఒకటి, రెండురోజులలో కాంగ్రెసేతర మంత్రి వర్గం పదవీ స్వీకారం చేయనున్నది. రాజస్థాన్‌లో కాంగ్రెసు మంత్రివర్గం దొడ్డిదారిన గద్దె నెక్కింది. పంజాబ్, ఉత్తర ప్రదేశ్‌లలో ప్రతిపక్షాల ఐక్య సంఘటనలు ఏర్పడ్డాయి. కాగా, అక్కడ మంత్రివర్గ నిర్మాణం ఎలా జరిగేదీ ఇంకా తేలలేదు.

ఈ విధంగా మొత్తం 15 రాష్ట్రాలలో, 8 రాష్ట్రాలలో కాంగ్రెసు మెజారిటి కోల్పోవటానికి ప్రధాన కారణం కాంగ్రెసు ప్రభుత్వం ఏ ఒక్క ప్రజా సమస్యను పరిష్కరించలేకపోవుటమే.

కనుకనే, కాంగ్రెస్‌పార్టీకు తాత్కాలికాన్ని బట్టలు చేయాలనే దీక్షతో దేశవ్యాపితంగా ప్రజానీకంపక్షాన ఉద్యమం కదిలింది. కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా బలీయమయిన శక్తి రూపొందినప్రతిరాష్ట్రంలోను ఆ ప్రత్యామ్నాయ శక్తిని బలపరచింది. గెలిపించింది.

కేరళ, పశ్చిమ బెంగాల్లో వామపక్ష ఐక్యసంఘటనలు గెలిచినా, మద్రాసులో డి. యం. కె. గెలిచినా, ఒరిస్సాలో మితవాద పార్టీలైన స్వతంత్ర పార్టీ, జన కాంగ్రెస్‌లు అధికారాన్ని కైవశం చేసుకొన్నా, బీహార్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్‌లలో కాంగ్రెసు మెజారిటీ కోల్పోయినా, ఈ మహా పరిణామాని కంతా ఆ ప్రజా వాంఛే మూలకారణం.

కాంగ్రెసు కూలిపోతే, అందుకు ప్రత్యామ్నాయ రూపం ఏది? అనే ప్రశ్న చాలాకాలంగా భారతదేశంలో ప్రజాతంత్రవాదులకు తదితర ప్రజానీకానికి ఎదురౌతూ వచ్చింది.

బూర్జువా ప్రజాస్వామ్యం స్థానే భారతదేశంలో జాతీయ ప్రజాస్వామ్యమా లేక జనతంత్ర ప్రజాస్వామ్యమా ఏది రూపొందుతుందనే విషయమై చాలా కాలంగా ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో చర్చ సాగుతూ వుండేది.

ఈ రెండు ప్రశ్నలకు నేడు భారత ప్రజానీకం సమాధానం ఇచ్చింది.

కాంగ్రెసు ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ప్రత్యామ్నాయ కార్యక్రమాన్ని ప్రతిపాదించిన, బలీయమైన పార్టీలను ప్రజానీకం గెలిపించింది.

ఈ పార్టీలలో కొన్ని వామపక్షపార్టీలు, కొన్ని మితవాద పార్టీలు. మరికొన్నిటి స్వభావం తేలవలసి ఉంది.

ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పడుతున్న ఈ పార్టీలు ఏమేరకు ప్రజానీకాన్ని వేధిస్తున్న సమస్యలను పరిష్కరించగలవో, ఆమేరకు, అవి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగలవు.

స్వతంత్ర, జనసంఘం లాంటి శక్తులునైతం గుత్తవర్గాలపై కనీస చర్యలను తీసుకోవడం ద్వారానే అధికధరలను అదుపులో పెట్టాలనే ప్రజా వాంఛను నెరవేర్చగలవు. ఆ పార్టీలు పై చర్యలను తీసుకుంటాయో లేక తమ సిద్ధాంతాలకు లోనై, ఆ చర్యలు తీసుకోనిరాకరిస్తాయో వేచి చూడవలసి ఉంది.

దేశంమొత్తంమీద వ్యక్తమైన కాంగ్రెసు వ్యతిరేకత, ప్రజాతంత్ర స్వభావాన్ని కల్గి ఉన్నదనే అంశంతోపాటు ప్రజాతంత్ర గుత్త వ్యతిరేక చర్యలను తీసుకోవడం ద్వారానే ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చ గలవని కూడా స్పష్టమౌతున్నది.

ఈ పరిణామ క్రమంలో నేడు మితవాద పార్టీలకు ఓటు చేసిన ప్రజానీకం నైతం స్వానుభవంద్వారా ఆ పార్టీల స్వభావాన్ని గుర్తించి వామపక్షాల వైపు మొగ్గడం తథ్యం.

ఈ పరిణామం ఫలితంగా, క్రమంగా వామపక్ష ప్రత్యామ్నాయ శక్తులు రూపొందుతాయి. ప్రస్తుతమున్న బూర్జువా ప్రజాస్వామ్యం స్థానే జాతీయ ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రత్యామ్నాయ రూపంగా ఆవిర్భవిస్తుంది.

ఈ వాస్తవాన్ని కమ్యూనిస్టు పార్టీ, రెండేళ్ల క్రితమే తన పార్టీ కార్యక్రమంలో స్పష్టంగా పేర్కొన్నది. కాగా, తద్విరుద్ధంగా జనతంత్ర ప్రజాస్వామ్యమే తమలక్ష్యమని మార్క్సిస్టుపార్టీ తన కార్యక్రమంలో పేర్కొన్న విషయం జ్ఞప్తి చేయదలచుకున్నాము.

"మా పార్టీ ఒక్కటే ఖచ్చితమైనకాంగ్రెసు వ్యతిరేకస్వభావాన్ని కలిగి ఉన్నది. కనుక కాంగ్రెసు వ్యతిరేకత అంతా మా పార్టీకే జమ పడుతుంది. ఇతర పార్టీలు నశిస్తాయి" అనే పిడివాద సిద్ధాంతాన్ని రూపొందించిన ప్రమోద్ దాస్ గుప్తా లాంటి మార్క్సిస్టు నాయకుల అంచనాలు ఈఎన్నికలలో తల్లక్రిందులైనాయి. పశ్చిమబెంగాల్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడే అవకాశమే లేదని మొదట్లో అంచనాలు వేసిన మార్క్సిస్టు నాయకత్వం, ఎన్నికల ఫలితాలను చూసిన మీదట వాస్తవాన్ని గుర్తించి, ఇతర ప్రతిపక్షాలతో కలసి ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనకు కూడా అంగీకరించవలసివచ్చింది.

నేడు వివిధ రాష్ట్రాలలో రూపొందుతున్న కాంగ్రేసేతర సంఘటనలు జనతంత్ర ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని ఖచ్చితంగా త్రోసిపుచ్చుతున్నాయి. మితవాద ప్రత్యామ్నాయం స్థానే వామపక్ష ప్రత్యామ్నాయాన్ని రూపొందించవలసిన ఆవశ్యకతను, అట్టి ప్రత్యామ్నాయంలో మాజీ కాంగ్రెసువాదులతోసహా వేర్వేరుమోతాదులో వామపక్ష ధోరణులను కలిగివున్న పెక్కు పార్టీలకు స్థానముండగలదనే వాస్తవాన్నినిరూపిస్తున్నాయి.

ప్రస్తుతం కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఏర్పడిన వామపక్ష ప్రత్యామ్నాయరూపాలు, ఒక విధంగా జాతీయ ప్రజాస్వామ్య రూపాలు. ఇవే రూపాలు ఇతర రాష్ట్రాలలో నైతం కాంగ్రెసుకు నిజమైన ప్రత్యామ్నాయాలు కాగలవనే వాస్తవం నేడు నిరూపితమౌతున్నది.

ఈజీవిత సత్యాన్ని మార్క్సిస్టు పార్టీ సభ్యులు, అనుచరవర్గం, నాయకత్వం ఇప్పటికైనా గుర్తించగలదా!

మార్క్సిస్టుపార్టీ అవాస్తవిక అంచనాలు - తప్పు ఎత్తుగడలు - 3

ఆంధ్రలో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడే అవకాశాన్ని అడ్డుకొన్న మార్క్సిస్టుల ధోరణి

ఎన్నికల ఫలితాలనుండి సరియైన గుణపాఠాలు నేర్చుకోవడానికి మారు, ప్రజలు నిర్ద్వంద్వంగా నిరాకరించిన పిడివాదనలనే నేటికీ వల్లిస్తున్న స్థితి

చిత్తూరు జిల్లాలోని పుత్తూరు సీటులో కమ్యూనిస్టుపార్టీ బలంగా వుందనీ, అక్కడ మార్క్సిస్టుపార్టీ పోటీ విరమించాలనీ కమ్యూనిస్టుపార్టీ కోరింది. కానీ తమకే అక్కడ బలమున్నదని మార్క్సిస్టులు పోట చేశారు. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థికి 26,810 వోట్లువచ్చి పునర్విజయం లభించగా మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి 3231 వోట్లుతెచ్చుకొని డిపాజిట్ పోగొట్టుకొన్నారు.

కాళహస్తిలో మంత్రి బలరామిరెడ్డిని ఓడించడానికి, కమ్యూనిస్టుపార్టీ కమ్యూనిస్టు యూనిటీ సెంటరు, ఇండిపెండెంటు అభ్యర్థిని బలపర్చగా, మార్క్సిస్టుపార్టీవారు తమకు ఏమాత్రం బలం లేకపోయినా ఇక్కడ పోటీ చేశారు. ఈ పోటీ కాంగ్రెసుకే లాభిస్తుందని చెప్పినా వినలేదు. ఫలితం ఏమైంది? మంత్రి బలరామిరెడ్డిని ఇండిపెండెంటు అభ్యర్థి 11 వేల ఓట్ల తేడాతో వోడించాడు. మార్క్సిస్టుపార్టీవారికి 2162 వోట్లు మాత్రం వచ్చాయి.

జిల్లా మొత్తంమీద కమ్యూనిస్టుపార్టికి 32,156 ఓట్లు వచ్చాయి. మార్క్సిస్టుపార్టీ వారికి 21,578 ఓట్లు వచ్చాయి.

కడప జిల్లాలో

కమ్యూనిస్టుపార్టీ అసెంబ్లీ స్థానాలలో ఇండిపెండెంటు అభ్యర్థులను బలపర్చింది. కడప పార్లమెంటు స్థానానికి పోటీ చేసి గెల్చుకున్నది. పార్లమెంటుకు 1,90,736 ఓట్లు వచ్చాయి. మార్క్సిస్టుపార్టీవారు ఒక అసెంబ్లీకి పోటీచేసి 9,775 ఓట్లు తెచ్చుకున్నారు.

కర్నూలు

కర్నూలు జిల్లాలో ఎర్రగొండపాలెం సీటుకు కమ్యూనిస్టుపార్టీ పోటీచేసి 13 వేల మెజారిటీతో గెల్చుకుంది. ఇక్కడ మార్క్సిస్టుపార్టీవారు నిలబెట్టి, బలపర్చిన ఇండిపెండెంటు అభ్యర్థికి 3152 ఓట్లువచ్చి డిపాజిట్లు పోయింది.

నంద్యాల

నంద్యాల పార్లమెంటుస్థానంలో నిమ్మకూరు, గిద్దలూరు, ఆళ్ళగడ్డ, నందికొట్కూరు సీట్లనుమార్క్సిస్టుపార్టీవారుకోరలేదుఅనంతపురం సీటుకు కమ్యూనిస్టు అభ్యర్థిని నిలబెట్టడం జరిగింది.

కమ్యూనిస్టుపార్టీకి ఒక్కసీటు రాలేదు. మార్క్సిస్టుపార్టీ అనంతపురం సీటును గెల్చుకున్నది. అసెంబ్లీ స్థానాలలో కమ్యూనిస్టు పార్టికి 41,370 వోట్లు రాగా మార్క్సిస్టు పార్టికి 56,877 వోట్లు వచ్చాయి. పార్లమెంటు సీటులో కమ్యూనిస్టుపార్టికి 73,071 వోట్లురాగా, మార్క్సిస్టు అభ్యర్థికి 65,565 వోట్లు వచ్చాయి. ఈజిల్లావరకు కమ్యూనిస్టు పార్టీ అందనాలు తప్పినమాటనిజమే. అయితే ఒకసంగతి గమనించటం అవసరం. సింగనమలలోను అనంతపురంలోను మార్క్సిస్టు పార్టీవారు వ్యవసాయకూలీ పట్టాలకు దున్నపోతులు, సారాలు దండిగా నష్టపోచేశారు. అనేక గ్రామాలలో ఓట్లు కొన్నారు. వోట్లను కొనడానికి డబ్బు పెద్ద ఎత్తున ఖర్చు చేశారు. ఆ నియోజకవర్గాలకు వెళితే ఈ విషయాన్ని ఎవరైనా చెప్తారు.

నల్లగొండ జిల్లా

ఈ జిల్లాలో ప్రారంభంలో వారు, ప్రతివాదాలు జరిగినా చివరకు ఉభయపార్టీలు చెరి ఆరు సీట్లు చెరి ఒక పార్లమెంటు పోటీ చేయాలని ప్రతిపాదించాము. దేవరకొండ, మునుగోడు, భువనగిరి, రామన్నపేట, ఆలేరు, మిర్యాలగూడా, అసెంబ్లీ స్థానాలకు, నల్గొండ పార్లమెంటుకు కమ్యూనిస్టుపార్టీ పోటీచేస్తుందని మిగతా 6 సీట్లకు మర్యాల గూడా పార్లమెంటుకు, మార్క్సిస్టు పార్టీ పోటీచేయాలని సూచించాము దానిని మార్క్సిస్టులు త్రోసిపుచ్చారు. మిర్యాలగూడెం సీటు మినహాయిస్తే మిగతా 5 సీట్లు వారు కమ్యూనిస్టు పార్టికి వదలడానికి అంగీకరించినవే. అటువంటి పరిస్థితులో పరస్పర పోటీఒక్క మిర్యాలగూడా సీటుకు మాత్రమే పరిమితం చేసుకోడానికి అవకాశముంది. కాని మార్క్సిస్టుపార్టీ జిల్లా కమిటీ సమావేశమై "కాంగ్రెసును, రివిజనిస్టులను ఓడించడానికి 12 అసెంబ్లీలకు 2పార్లమెంటు స్థానాలకు పోటీ" అని తీర్మానించి మొత్తం అన్ని సీట్లకు పోటీని విస్తరింప జేశారు.

ఈ జిల్లాకమిటీ తీర్మానాన్ని జనవరి 12-1-1967 తేదీ సంచికలో పత్రికా విలేకరులకు ప్రకటించింది. ఈ విధంగా పోటీని అన్ని సీట్లకు విస్తరింప జేయడానికి మార్క్సిస్టు పార్టీదే పూర్తి బాధ్యత. అటువంటి పరిస్థితులలోనే 12 సీట్లకు, రెండు పార్లమెంట్లకు కమ్యూనిస్టు పార్టీ కూడ తమ అభ్యర్థులను నిలబెట్టింది.

ఈ జిల్లాలో దేవరకొండ, మునుగోడు, భువనగిరి మొదలగు నియోజక వర్గాలలో కాంగ్రెసు గూండా గిరిని, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలలో మార్క్సిస్టుపార్టీ వారి గూండాగిరిని ఎదుర్కొని పోటీ చేయవలసివచ్చింది. తుంగతుర్తి నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థిని హత్య చేయడానికి ప్రయత్నించిన విషయం అందరికీ తెలిసినదే. ప్రచారానికి వెళ్ళిన కార్యకర్తలమీద, అభ్యర్థిమీద అనేక సార్యాయాలు దాడులు చేయడం హత్యచేయడానికి చూడడం అతి ప్రమాదకర పరిస్థితులలో పిచ్చిరెడ్డిని యితర కార్యకర్తలను హాస్పిటల్‌లో పుండటంవల్ల ఎన్నికల ప్రచారం స్తంభించిపోయింది.

అలాగే రామన్నపేట నియోజక వర్గంలో కమ్యూనిస్టు నాయకుడు మదిపాల సత్తిరెడ్డిని హత్య చేయడానికి మార్క్సిస్టులు చేసిన ప్రయత్నం అందరికీ తెలిసినదే.

ఈ పరిస్థితులలో కూడ వచ్చిన ఫలితాలు ఏమి రుజువు చేశాయి?

మార్క్సిస్టు పార్టికి వదలుకొనున్న 6 నియోజక వర్గాలలో చెలకుర్తిలో తప్పమిగతా 5 స్థానాల్లోనూ కమ్యూనిస్టు పార్టికి డిపాజిట్లు పోయాయి. అలాగే 5 స్థానాల్లో మార్క్సిస్టు పార్టికి డిపాజిట్లు పోయాయి. నల్గొండ పార్లమెంటులో మార్క్సిస్టుపార్టికి, మిర్యాలగూడా పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టికి డిపాజిట్లు పోవటం జరిగింది.

ఒక్క మిర్యాలగూడా సీటు విషయంలో కమ్యూనిస్టుపార్టీ అంచనా తప్పని తేలింది.

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ వై.వి. కృష్ణారావు

శేఖరరెడ్డిపై పోటీపెట్టిన. అనంతపురంలో నాగిరెడ్డిపోటీ పెట్టమనిమేముప్రకటించాము కాని నాగిరెడ్డి గుత్తితో, దొంగసారా వ్యాపారి రామచంద్రగౌడ్‌ను ఇండిపెండెంటు అభ్యర్థిగా నిలబెట్టించారు. పార్లమెంటుకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి గెలిచే వాతావరణం ఏర్పడగానేఅక్కడకూడాతమపార్టీఅభ్యర్థిని నిలబెట్టారు. ఈ విధంగా పోటీఅన్ని సీట్లకువిస్తరింపజేసిన తరువాతనే నామినేషన్ అభ్యర్థుల తేదీన ఉమ్మడి కార్యక్రమ ప్రాతిపదికపై ప్రజాస్వామిక అభ్యుదయ శక్తులు, ప్రత్యేకించి ఉభయ కమ్యూనిస్టుపార్టీలు ఐక్యసంఘటనగా ఏర్పడి, ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఎదుర్కోవాలని కమ్యూనిస్టుపార్టీ చేసిన ప్రతిపాదనలను మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర నాయకత్వం తృణీకరించింది తమ ఆధిక్యతను నిరూపించుకొనేందుకై కమ్యూనిస్టుపార్టీని దెబ్బగొట్టడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఎన్నికలరంగంలో దిగింది

ఆంధ్రలో నైతం కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడే సదవకాశాన్ని మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకత్వం తమ అవాస్తవిక అంచనాలద్వారా, తప్పు ఎత్తుగడల ద్వారా ఎలా అడ్డుకొన్నదో వివరిస్తూ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు వ్రాసిన వ్యాసం మొదటి రెండు భాగాలు 5, 6 తేదీల "విశాలాంధ్ర"లో ప్రచురించాము, ఆఖరు భాగం నేడిస్తున్నాము. — సం]

స్థానాలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఇండిపెండెంటు అభ్యర్థులను మార్క్సిస్టుపార్టీ బలపర్చింది. నంద్యాల అసెంబ్లీసీటులో మార్క్సిస్టుపార్టీ వారు పోటీ చేశారు. ఈ సీటులో కాంగ్రెసు వారి సహాయం పొందాలనే, ఉద్దేశంతో పాణ్యం, నందికొట్కూరు స్థానాలలో వారికి కొంత బలమున్నా, అవాలన్ని కాంగ్రెసుకు వ్యతిరేకంగా త్రిప్పడంతో మాము తటస్థులమని ఏఅభ్యర్థిని బలపర్చడం లేదని చెప్ప నగుబాట్లు పాలయ్యారు. నంద్యాల అసెంబ్లీలో కూడ పార్లమెంటు సీటు కమ్యూనిస్టు అభ్యర్థి స్వామిరెడ్డికివాక, కాంగ్రెసుఅభ్యర్థికి వేయించాలుఅలాఓట్లుకాంగ్రెసుకుపడవనుకొన్నపోట్ల ఇండిపెండెంటు అభ్యర్థికి వేయించారు. అంతేగాక కమ్యూనిస్టు పార్లమెంటు అభ్యర్థిని గూర్చి నీడంగా ప్రచారం చేశారు. అయినా కమ్యూనిస్టు అభ్యర్థి 98,431 వోట్లు తెచ్చుకొని కాంగ్రెసు తరువాత రెండవ స్థానం తెచ్చుకున్నారు.

అనంతరపురం

అనంతపురంజిల్లాలోకళ్యాణదుర్గం గుత్తి సీట్లనుమార్క్సిస్టుపార్టీవారుకోరలేదుఅనంతపురంరాయదుర్గాలకాలోనిరెండుసీట్లలో చెరి ఒకటి, కదిరి తాలూకాలోని రెండు సీట్లలో చెరి ఒకటిపోటీచేయాలనికమ్యూనిస్టుపార్టీప్రతిపాదించింది. కాని అనంతపురం, సింగనమల, కదిరి, నల్లమడ, గోరంట్ల, అయిదు స్థానాలు తమకే కావాలని మార్క్సిస్టుపార్టీ వారు పట్టుబట్టారు. తగాదాను సింగనమలకు, కదిరికి పరిమితం చేయాలనికమ్యూనిస్టుపార్టీ అఖరు వరకూ ప్రయత్నించింది.

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి నీలం రాజ

శ్రీ వై.వి. కృష్ణారావు

అనంతపురంలో కమ్యూనిస్టుపార్టీ ఒక్కసీటు రాలేదు. మార్క్సిస్టుపార్టీ అనంతపురం సీటును గెల్చుకున్నది. అసెంబ్లీ స్థానాలలో కమ్యూనిస్టు పార్టికి 41,370 వోటు రాగా మార్క్సిస్టు పార్టికి 56,877 వోట్లు వచ్చాయి. పార్లమెంటు సీటులో కమ్యూనిస్టుపార్టికి 73,071 వోట్లురాగా, మార్క్సిస్టు అభ్యర్థికి 65,565 వోట్లు వచ్చాయి. ఈజిల్లావరకు కమ్యూనిస్టు పార్టీ అందనాలు తప్పినమాటనిజమే. అయితే ఒకసంగతి గమనించటం అవసరం. సింగనమలలోను అనంతపురంలోను మార్క్సిస్టు పార్టీవారు వ్యవసాయకూలీ పట్టాలకు దున్నపోతులు, సారాలు దండిగా నష్టపోచేశారు. అనేక గ్రామాలలో ఓట్లు కొన్నారు. వోట్లను కొనడానికి డబ్బు పెద్ద ఎత్తున ఖర్చు చేశారు. ఆ నియోజకవర్గాలకు వెళితే ఈ విషయాన్ని ఎవరైనా చెప్తారు.

నల్లగొండ జిల్లా

ఈ జిల్లాలో ప్రారంభంలో వారు, ప్రతివాదాలు జరిగినా చివరకు ఉభయపార్టీలు చెరి ఆరు సీట్లు చెరి ఒక పార్లమెంటు పోటీ చేయాలని ప్రతిపాదించాము. దేవరకొండ, మునుగోడు, భువనగిరి, రామన్నపేట, ఆలేరు, మిర్యాలగూడా, అసెంబ్లీ స్థానాలకు, నల్గొండ పార్లమెంటుకు కమ్యూనిస్టుపార్టీ పోటీచేస్తుందని మిగతా 6 సీట్లకు మర్యాల గూడా పార్లమెంటుకు, మార్క్సిస్టు పార్టీ పోటీచేయాలని సూచించాము దానిని మార్క్సిస్టులు త్రోసిపుచ్చారు. మిర్యాలగూడెం సీటు మినహాయిస్తే మిగతా 5 సీట్లు వారు కమ్యూనిస్టు పార్టీకి వదలడానికి అంగీకరించినవే. అటువంటి పరిస్థితుల్లో పరస్పర పోటీఒక్క మిర్యాలగూడా సీటుకు మాత్రమే పరిమితం చేసుకోడానికి అవకాశముంది. కాని మార్క్సిస్టుపార్టీ జిల్లా కమిటీ సమావేశమై "కాంగ్రెసును, రివిజనిస్టులను ఓడించడానికి 12 అసెంబ్లీలకు 2పార్లమెంటు స్థానాలకు పోటీ" అని తీర్మానించి మొత్తం అన్ని సీట్లకు పోటీని విస్తరింప జేశారు.

ఈ జిల్లాకమిటీ తీర్మానాన్ని జనవరి 12-1-1967 తేదీ సంచికలో పత్రికా విలేకరులకు ప్రకటించింది. ఈ విధంగా పోటీని అన్ని సీట్లకు విస్తరింప జేయడానికి మార్క్సిస్టు పార్టీదే పూర్తి బాధ్యత. అటువంటి పరిస్థితులలోనే 12 సీట్లకు, రెండు పార్లమెంట్లకు కమ్యూనిస్టు పార్టీ కూడ తమ అభ్యర్థులను నిలబెట్టింది.

ఈ జిల్లాలో దేవరకొండ, మునుగోడు, భువనగిరి మొదలగు నియోజక వర్గాలలో కాంగ్రెసు గూండా గిరిని, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలలో మార్క్సిస్టుపార్టీ వారి గూండాగిరిని ఎదుర్కొని పోటీ చేయవలసివచ్చింది. తుంగతుర్తి నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థిని హత్య చేయడానికి ప్రయత్నించిన విషయం అందరికీ తెలిసినదే. ప్రచారానికి వెళ్ళిన కార్యకర్తలమీద, అభ్యర్థిమీద అనేక సార్యాయాలు దాడులు చేయడం హత్యచేయడానికి చూడడం అతి ప్రమాదకర పరిస్థితులలో పిచ్చిరెడ్డిని యితర కార్యకర్తలను హాస్పిటలుకు చేర్చడ జరిగింది. పోలింగు పదిరోజు లున్నదనగా పిచ్చిరెడ్డి యితర కార్యకర్తలు హాస్పిటల్‌లో పుండటంవల్ల ఎన్నికల ప్రచారం స్తంభించిపోయింది.

అలాగే రామన్నపేట నియోజక వర్గంలో కమ్యూనిస్టు నాయకుడు మదిపాల సత్తిరెడ్డిని హత్య చేయడానికి మార్క్సిస్టులు చేసిన ప్రయత్నం అందరికీ తెలిసినదే.

ఈ పరిస్థితులలో కూడ వచ్చిన ఫలితాలు ఏమి రుజువు చేశాయి?

మార్క్సిస్టు పార్టికి వదలుకొనున్న 6 నియోజక వర్గాలలో చెలకుర్తిలో తప్పమిగతా 5 స్థానాల్లోనూ కమ్యూనిస్టు పార్టికి డిపాజిట్లు పోయాయి. అలాగే 5 స్థానాల్లో మార్క్సిస్టు పార్టికి డిపాజిట్లు పోయాయి. నల్గొండ పార్లమెంటులో మార్క్సిస్టుపార్టికి, మిర్యాలగూడా పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టికి డిపాజిట్లు పోవటం జరిగింది.

ఒక్క మిర్యాలగూడా సీటు విషయంలో కమ్యూనిస్టుపార్టీ అంచనా తప్పని తేలింది.

(మిగతా 4 వ పేజీలో)

రాజస్థాన్ పోలీసుదమనకాండ

శ్రీ రాజేశ్వరరావు ఖండన

(1వ పేజీ తరువాయి)

చేసేందుకు రాష్ట్ర గవర్నర్ కాంగ్రెస్‌పార్టికి ఆహ్వానం పంపటం. ప్రజా స్వామ్యానికే ప్రమాదమని, మార్చి 11 న "ప్రజాస్వామ్య పరిరక్షణదినంగా" పాటించటానికి సంయుక్త దళ్ నిర్ణయించుకొన్నదని ఆయన చెప్పాడు.

ప్రదర్శకులపై లాఠిచార్జి:

బాష్పవాయువు ప్రయోగం

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి, నేటి రాత్రి మానిక్‌చౌక్ వద్ద సమావేశమైన ప్రజాసమూహాలను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి, ప్రజలపై లాఠీచార్జి చేశారు.

రాష్ట్రపతికి గాయత్రీదేవి తంతి

రాజస్థాన్‌లో శాంతి భద్రతలు క్షీణించి, పరిస్థితి ఆందోళనాకరంగా పరిణమిస్తున్న దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వం వెన్వెంటనే జోక్యం కల్పించుకోవాలని కోరుతూ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు మహారాజ గాయత్రీదేవి (ఎం. పి.) టెలిగ్రామ్ పంపారు.

నూతన శాసనసభా సమావేశానికి హాజరు కాకుండా చేయాలనే దుర్బుద్ధితోనే ప్రతిపక్ష శాసనసభ్యులను, రాజకీయ పార్టీలనాయకులను అరెస్టు చేయటంజరిగిందని ఆ టెలిగ్రాంలో పేర్కొన్నారు.

పోలీసులు ప్రజలపై అత్యాచారాలుజరుపుతున్నారని, తగు కారణం లేకుండానే లాఠీచార్జీ జరిపి, బాష్పవాయువును ప్రయోగిస్తున్నారని తెల్పారు.

ఇదేవిధంగా మరో టెలిగ్రామును శ్రీమతి గాయత్రీదేవి ప్రధానమంత్రికి పంపాడు.

రాజస్థాన్‌లో లక్ష్మణసింగ్ విడుదల

జైపూర్, మార్చి 6

జైపూర్‌లో నిన్న నిషేధాజ్ఞలు ఉల్లంఘించారనిచెప్పి అరెస్టుచేయబడిన సంయుక్త దళ్ నాయకులు శ్రీ మహావ్వాల్ లక్ష్మణ సింగ్‌ను నేడు అరికాడులు విడుదల చేశారు.

ఈయనతోపాటు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ వ్యాస్ తదితర ప్రతిపక్ష నాయకులను నిన్న జరిగిన గొప్ప ప్రజా ప్రదర్శన సందర్భంగా అరెస్టు చేసిన విషయం పాఠకులకు విదితమే.

కలకత్తా, మార్చి 6

పురులియాజిల్లాలోని జైపూర్ పోలీస్ స్టేషన్ క్రిందనున్న బాగ్‌లాట తదితర గ్రామాలకు చెందిన 5 వేలమంది ప్రజలు స్థానిక ఆనంద మార్గ్ ఆశ్రమంపై దాడిచేసి 5 గురు సాధువులను చంపారనీ, అనేక మందిని గాయపరచారనీ పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వార్త తెలుపుతున్నది.

విజయవాడ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల సమ్మెపోరాటాన్ని బలపర్చండి

ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 6

తమ న్యాయ సమ్మతమైన కోర్కెల సాధనకై సమ్మె కొనసాగిస్తున్న విజయవాడ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల పోరాటాన్ని బలపరచవలసిందిగా కోరుతూ ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

విజయవాడ కోపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు ఉద్యోగులు పట్టుబట్టంగా యూనియన్‌ఏర్పాటు చేసుకుని, అతి తక్కువగా పున్న తమ వేతనాల పెంపుదల కొరకు, తదితర కోర్కెల కొరకు ఆందోళన ప్రారంభించారు. తమ యూనియన్‌ను బలపర్చుకోవడానికి విశాలాంధ్ర ప్రోగుచేసుకుని తమ కార్యకలాపాలు పట్టుబట్టంగా సాగిస్తున్నారు.

దీనిని చూచి సహించలేని మేనేజిమెంటు, యీ యూనియన్‌ను అణచివేయడానికి పూనుకున్నది.

మొదట్లో ట్రేడ్‌యూనియన్ ఉ

పంజాబ్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వ స్థాపనకు అవకాశాలు

చర్చలకై శ్రీ గుర్నాంసింగ్‌కు రాష్ట్ర గవర్నర్ ఆహ్వానం

చండీఘడ్, మార్చి 5

పంజాబ్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకై వివిధ ప్రతిపక్షాలలో ఏర్పడిన ఐక్య ప్రజా సంఘటన నాయకులు శ్రీ గుర్నాం సింగ్‌ను పంజాబ్ గవర్నర్ శ్రీ ధర్మవీర రేపు తనను కల్సుకోవలసిందిగా ఆహ్వానం పంపారు.

రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమని తెల్పుతూ గత శనివారం తానుగవర్నర్‌కుపంపిన టెలిగ్రాముకు సమాధానంగా రాష్ట్ర గవర్నర్ ఈ కబురు చేసినట్లు శ్రీ గుర్నాంసింగ్ తెల్పారు.

పంజాబ్ శాసనసభలో మొత్తం 104 స్థానాలుండగా 53 గురు సభ్యులు ఐక్య ప్రజా సంఘటనకు బలపరుస్తున్నట్లు శ్రీ గుర్నాం సింగ్ తెల్పారు. సంఘ్ అకాలీ గ్రూపునకుచెందిన 24 మంది శాసనసభ్యులు, కమ్యూనిస్టుపార్టీకి చెందిన ఐదుగురు శాసన సభ్యులు, మాస్టర్ తారాసింగ్ గ్రూపునకు చెందిన ఇద్దరు, రిపబ్లికన్ పార్టీకి చెందిన ముగ్గురు, జనసంఘానికి చెందిన 9 మంది, ఎస్. ఎస్. పి సభ్యుడొకరు, మార్క్సిస్టు పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులు, ఆర్గురు ఇండిపెండెంట్లు ఐక్య ప్రజా సంఘటనకు బలపరుస్తున్నట్లు శ్రీగుర్నాం సింగ్‌చెప్పారు.

సంఘ్ అకాలీదళ్‌కు చెందిన శ్రీ గుర్నాం సింగ్‌ను ఐక్యప్రజాసంఘటనకు నాయకునిగా గత శనివారం వివిధ పక్షాల నాయకులు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఒరిస్సా ముఖ్య మంత్రిగా శ్రీ సింగ్‌దేవ్

భువనేశ్వర్ మార్చి 5

ఒరిస్సా రాష్ట్ర శాసనసభ స్వతంత్ర - జనకాంగ్రెస్ మిశ్రమపార్టీకి స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ రాజేంద్రనారాయణ్ సింగ్‌దేవ్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఒరిస్సాలో ప్రత్యేకమంగా ఏర్పడనున్న కాంగ్రెసేతర ప్రభుత్వంలో శ్రీ సింగ్‌దేవ్ ముఖ్యమంత్రిగా వుంటారు.

జనకాంగ్రెస్ లెజిస్లేటర్‌పార్టీ నాయకులైన శ్రీ పవిత్రమోహన్ ప్రధాన్, లెజిస్లేటర్ సంకీర్ణపార్టీకి ఉపనాయకులుగా ఎన్నికయ్యారు.

మిశ్రమ మంత్రివర్గంలో ఈయన ఉప ముఖ్యమంత్రిగా వుంటారు.

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ అచ్యుతానంద్ మహానంద్ శాసనసభా స్వతంత్ర - జన కాంగ్రెస్ మిశ్రమపార్టీకి ఫీప్‌విప్‌గానూ, జన కాంగ్రెస్ నాయకులు శ్రీ మస్ మోహంతును ఉపవిప్‌గానూ ఎన్నికయ్యారు.

మిశ్రమపార్టీకి స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ అయింతు సాహూ, జనకాంగ్రెస్‌నాయకులు శ్రీ సురేంద్రనాథ్‌పట్నాయక్‌లు సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.

అలెప్పీ మునిసిపల్ ఛైర్మన్‌గా శ్రీథామస్ కొనసాగింపు

అలెప్పీ, మార్చి 5

ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి.వి. థామస్ కేరళరాష్ట్ర నూతన మంత్రివర్గంలో మంత్రిగా పనిచేస్తూనే. అలెప్పీ మునిసిపల్ కౌన్సిల్ ఛైర్మన్ పదవిని కొనసాగిస్తారు.

నిన్న జరిగిన మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో శ్రీ థామస్‌పై ఎన్నియాన్ని తెలియజేశారు. శ్రీ టి. వి. థామస్ మంత్రిగా నియమింపబడిన సందర్భంలో మునిసిపల్ కౌన్సిల్ ఆయనను అభినందించింది.

తన మంత్రివర్గ నిర్వహణకు పూర్తి సహకారమిస్తామని కౌన్సిల్‌లోని అన్నిపార్టీల ప్రతినిధులు చెప్పారు.

కేరళ మునిసిపల్ చట్టం సెక్షన్ 28 ననుసరించి ఛైర్మన్ లేనికాలంలో వైస్-ఛైర్మన్ ఆ బాధ్యతను నిర్వహించవచ్చునుగనుక కమ్యూనిస్టుపార్టీ అధినాయకత్వాన వున్న ఈ మునిసిపాలిటీ కార్యక్రమాలను వైస్-ఛైర్మన్ శ్రీ కె. జి. వాల్ నిర్వహిస్తారని శ్రీథామస్ చెప్పారు.

కాంగ్రెసు పాలన సృష్టించిన చిక్కులు

సాధ్యమైనంత త్వరలో తొలగిస్తామని అజయ్‌ముఖర్జీ

కలకత్తా, మార్చి 5

కాంగ్రెసు పాలన ఫలితంగా ప్రజల జీవితంలో ఏర్పడిన కష్టాలను సాధ్యమైనంత త్వరగా తొలగించడానికి, పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడిన ఐక్యసంఘటన ప్రభుత్వం శక్తివంచన లేకుండా పాటుపడుతుందని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నేడు రేడియోలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

- తమ ప్రభుత్వం నిస్వార్థ సేవాభావంతోను, త్యాగ నిరతితోను, నిజాయితీతోను పనిచేస్తుందని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి పదవి స్వీకరించిన సమ్మత శ్రీ అజయ్‌ముఖర్జీ మొదటిసారిగా కలకత్తా రేడియో కేంద్రంనుంచి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంగ్లీషులో ఇలా అన్నారు:

"మన దేశానికి, మన ప్రజలకు సేవచేసే బాధ్యతలను మేము స్వీకరించాము. మనదేశం శాంతి, ఆనందం, సౌభాగ్యాలతో వెలసిల్లే స్థితికి దారితీయగల నిజాయితీతో కూడిన, నిష్పక్షపాతమైన, ప్రగతిశీలమైన, సమర్థవంతమైన ప్రజాతంత్ర పరిపాలనను నెలకొల్పడానికి ఇదొక అవకాశంగా మేము ఎంచుతున్నాము. ఈ విధంగా ప్రజాస్వామ్యాన్ని, మన దేశ సార్వభౌమాధికారాన్ని రక్షించగలమని మేము భావిస్తున్నాము.

మన దేశంలో జాతీయ, దేశీయ పథకాలు, విధానాలు పరిపాలన పూర్తిగా విధేయమైన ఒక తీవ్ర సంక్షోభంలో ప్రజల ఆదేశం ప్రకారం మేము ఈ బాధ్యతలను స్వీకరిస్తున్నామని శ్రీ అజయ్‌ముఖర్జీ అన్నారు.

తమపక్షాన ఆయన క్షమాపణ కోరారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఎన్నిక

ఏకగ్రీవంగా జరగగలదని కామరాజ్ ఆశాభావం

న్యూఢిల్లీ, మార్చి 5

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఎన్నిక యేకగ్రీవంగానే జరగ గలదని శ్రీ కామరాజ్ నాడార్ ఆశిస్తున్నారు అని కేంద్ర రవాణా కాణా మంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి ఈరోజు శ్రీ కామరాజ్‌ను కలుసుకుని సంభాషించిన అనంతరం యీ సంగతి చెప్పారు.

నాయకుని ఎన్నికకోసం కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశం మార్చి 12 వ తేదీన జరుగుతుంది.

లెజిస్లేటర్‌పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగానే జరగాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తరప్రదేశ్‌లోని కాంగ్రెస్‌పార్టీకి అదేశం పంపారా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

కేంద్రంలోనైనా, రాష్ట్రాల్లోనైనా ఎవ్వరూ పోటీలను నివారించలేరు. పోటీ చేసే హక్కు ప్రతివారికీవుంది. అయితే ఏకగ్రీవం పోటీలు నివారించబడటం మంచిది అని ఆయన విలేకరి ప్రశ్నకు జవాబిచ్చారు.

కేంద్ర కార్మికశాఖా మంత్రి శ్రీ జగజీవన్‌రామ్, బెంగాల్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ అతుల్యఘోష్ యీ రోజు ప్రధాన మంత్రిని కలుసుకొని సంప్రతింపులు జరిపారు.

పార్లమెంటరీపార్టీ నాయకుని ఎన్నిక సంబంధంగానే యీ చర్చలు జరిగి వుండవచ్చునని భావించబడుతూవుంది.

వియత్నాంపై గోల్డ్‌బర్గ్ వాచాలత

బాగుయిటీ (ఫిలిప్పీన్స్) మార్చి 5

బలప్రయోగంతోనూ బయటివారి జోక్యంతోనూ సమేయం లేకుండా యేదేశ ప్రజలయినవారే తమ భవితవ్యాన్ని నిర్ణయించుకొనే హక్కు వుండాలనే అతి సర్వసాధారణమైన సూత్రాన్ని ఉత్తరవియత్నాం గురించాలి అని ఐ. రా. న. లో అమెరికా శాశ్వత రాయబారి ఆర్థర్‌గోల్డ్‌బర్గ్ నేడిక్కడ చెప్పారు.

కేంద్రం సహకారం

బెంగాల్ ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీ ఆశాభావం

కలకత్తా, మార్చి 5

ఆర్థికం, ఆహారం మొదలైన అన్ని సమస్యల విషయంలోనూ, కేంద్రంనుండి తమ ప్రభుత్వానికి సరుగ్రమైన సహకారం లభించగలదనే ఆశిస్తున్నాను అని పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీనేడిక్కడ ఒకపత్రికాగోష్ఠిలో చెప్పారు.

"అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసేతర మంత్రివర్గాలు నెలకొల్పబడుతుండడాన్నిబట్టి వాటిపట్ల కేంద్రం ఎలాంటి వైఖరి తీసుకోబోతున్నదో నాకు తెలియదు. అయితే ప్రస్తుతానికి చిక్కులేవీ వుండవనే అనుకుంటున్నానుఅనిఆయన అన్నారు.

తమ రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వం యేర్పడినందువల్ల కేంద్ర - రాష్ట్ర సంబంధాలపై దాని ప్రభావం పడుతుందని తాను అనుకోవడం లేదని ఆయన చెప్పారు. తాను మూడవ తేదీన ఢిల్లీలో ప్రధానితో సంభాషించాను. యేవి యేమైనా కేంద్ర రాష్ట్ర సంబంధాలస్థితి కేంద్ర ప్రభుత్వం అవలంబించే వైఖరిపైనే చాలా వరకు ఆధారపడి వుంటుందని ఆయన వివరించారు. ఆహార పరిస్థితిని ప్రస్తావించి, రాష్ట్రంలో ప్రభుత్వ గోదాముల్లో సెద్దగా ఆహార ధాన్యం నిలవలు లేవని, ఆ విషయాన్ని రేపు జరుగనున్న తమ మంత్రివర్గం మొదటి సమావేశంలో చర్చిస్తామని శ్రీ ముఖర్జీ వెల్లడించారు.

లిమాయే హత్యా ప్రయత్నంలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యక్ష జోక్యం

బొంబాయి, మార్చి 5

తనపై ఇటీవల జరిగిన హత్యాప్రయత్నంలో బీహార్‌లోని కొంతమంది కాంగ్రెస్ నాయకుల ప్రత్యక్ష జోక్యం ఉన్నదని, యస్. ఎస్. పి. నాయకులు శ్రీ మధులిమాయే నేడిక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఉన్నారు.

ఫిబ్రవరి 13 న శ్రీ లిమాయేపై హత్యాప్రయత్నం జరగటం పత్రికా పాఠకులకు విదితమే.

తనపై హత్యాప్రయత్నం జరుగవచ్చునని అంతకుముందే తనకు సమాచారం అందింది అయితే తాను యథావిధిగా తన పర్యటన కార్యక్రమాన్ని కొనసాగించడానికి నిశ్చయించుకున్నానని అన్నారు.

ప్రజాజీవితంలో పాల్గొన్న వ్యక్తి ఏవయినా ప్రమాదాలను చూచి పారిపోరాదని అన్నారు. ప్రజలు తనపట్ల చూపే అనురాగాభిమానాలే తనకు రక్ష అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని శ్రీ లిమాయే తీవ్రంగా నిరసిస్తూ, తనపై అలాంటి ఘాతుకం కలిపెట్టబడినప్పటికీ, ఇంతవరకూ ఎవరినీ అరెస్టుచేయటంజరగలేదని అన్నారు.

అమెరికా బాంబు దాడులు ఆపితేనే శాంతి చర్చలు

వియత్నామ్ సమస్యపై ఉథాంట్ పునరుద్ఘాటన

లండన్, మార్చి 5

ఉత్తర వియత్నామ్‌పై బాంబుదాడులను అమెరికా తాత్కాలికంగా నిరమించిన సమయంలో, దక్షిణ వియత్నామ్‌లో కమ్యూనిస్టు బలాలను కొత్తగా సమీకరించడంపన్న వార్తానాన్ని ఉత్తర వియత్నామ్ చేయబోదని తాను భావిస్తున్నట్లు బరామ ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ ప్రకటించారు.

గతంలో బాంబుదాడులు తాత్కాలికంగా నిరమించిన అన్ని సందర్భాలలోను అమెరికా ఉత్తర వియత్నాం పక్షాలు రెండూ తమ తమ బలాల సైనిక సమీకరణను పెంచుకొన్నాయని ఆయన వివరించారు.

బ్రిటిషు విదేశాంగమంత్రి జార్జిబ్రౌన్‌తో సంప్రతించి, న్యూయార్కుకు బయలుదేరి వెడుతున్న ఉథాంట్‌ను విలేకరులు విమానాశ్రయంలో కలుసుకొనగా పైవిధంగా తెలిపారు.

ఉథాంట్ తన స్వదేశమైన బర్మా లో ఎత్రాంతి తీసుకొని న్యూయార్క్‌కు వెడుతూ లండన్‌లో దిగాడు.

రంగూన్‌లో నిన్న ఉత్తర వియత్నాం దౌత్య ప్రతినిధులతో తాను జరిపిన చర్చలు ప్రయోజనకరమైనవని, అయితే ప్రస్తుత పరిస్థితులలో ఆశాభావంతో వుండడం ఎవరికైనా కష్టమేనని ఆయన అన్నారు.

వియత్నామ్ సమస్యపై శాంతి సంప్రతింపులు ప్రారంభం కావాలంటే ఉత్తర వియత్నామ్‌పై అమెరికా విమానదాడులు నిలుపుచేయడం అత్యవసరమని ఆయన పునరుద్ఘాటించారు.

రాజస్థాన్‌లో పోలీసుల దమనకాండపై శ్రీచంద్రరాజేశ్వర్‌రావు ఖండన:

అక్రమచర్యలద్వారా కాంగ్రెస్ తనప్రతిష్ఠనిలబెట్టుకోజాలదనిహెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 5

జైపూర్‌లో ప్రదర్శకులపై పోలీసులు లాఠీచార్జి జరిపి, బాష్పవాయువు ప్రయోగించటాన్ని అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు నేడిక్కడ తీవ్రంగా ఖండించారు.

'పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలు జరగాలంటే, కొత్తగా ఎన్నికైన మెజారిటీ సభ్యులు, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమ కార్యక్రమంపై సంఘటిత పడితే, వారిని ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనివ్వాలి' అని ఆయన అన్నారు.

గవర్నర్ పదవిలో వున్న తమ పార్టీ వారిని, ప్రజాస్వామ్యాన్ని భంగపరచేందుకు ఉపయోగిస్తూ, సందిగ్ధావస్థ నిర్మాణాలు ఇస్తించడం ద్వారా కాంగ్రెసు పార్టీ జీర్ణిస్తున్న తన సమతుల ప్రతిష్ఠలను పెంచుకోజాలదు. అని శ్రీ రాజేశ్వరరావు తన ప్రకటనలో పేర్కొన్నారు.

జనతా పార్టీ నాయకుని ఖండన

జైపూర్, మార్చి 5

జనతాపార్టీ నాయకులు శ్రీ కుంభరామ్ ఆర్య నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శాంతియుతమైన సభ జరపవలసివున్న ప్రాంతంలో అధికారులు 144 సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీచేయటాన్ని తీవ్రంగా నిరసించారు.

పార్టీ కార్యాలయంలోవున్న జనసంఘ్ నాయకులు శ్రీ భైరసింగ్ షెకావత్‌ను పార్టీ ఆఫీసుపై దాడిచేసి అరెస్టు చేయటంపట్ల ఆయన తీవ్రనిరసనను వ్యక్తంచేశారు.

ప్రతిపక్ష నాయకులను అరెస్టుచేయటం ద్వారా ప్రభుత్వం ప్రజలను నవాల్ చేయదలిస్తే, మేమలాంటి నవాల్‌ను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా వున్నాం అని ఆయన అన్నారు.

ప్రజల ప్రాథమిక హక్కులను భావ ప్రకటన స్వాతంత్ర్యాన్ని పరిహరించే విధంగా ప్రభుత్వచర్య ఉన్నదని ఆయన అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకమైనదనీ, ఫిబ్రవరి 23 వరకు మైనారిటీగా వున్న ప్రభుత్వం అక్రమంగా అధికారాన్ని స్వాధీనం చేసుకున్నదని అన్నారు ముఖ్యమంత్రి, గవర్నర్ ఇద్దరూ కలసి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కుట్రజరిపారని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు తుదికంటా పోరాటం సాగిస్తామని ఆయన చెప్పారు.

రాజస్థాన్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు

(మిగతా 2 వ పేజీలో)

సూరత్ బంద్

300 మంది అరెస్టు

సూరత్, మార్చి 5

సంయుక్త సోషలిస్టు పార్టీ తలపెట్టిన, సూరత్, ఉధయాన బంద్ సందర్భంగా, ఈరోజు ఉదయం 10 గంటల వరకు మొత్తం 300 మందికి పైగా యస్.యస్.పి. కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించి, ఊరేగింపులు జరుపడానికి ప్రయత్నించగా వారిని అరెస్టు చేశామని పోలీసుల కథనం.

ఉధయానాలో బంద్ విజయవంతంగా సాగుతున్నదని అయితే సూరత్‌లో పోలీసుల దమనకాండవల్ల సమీపం అయ్యిందని యస్. యస్. పి. నాయకత్వానవున్న సూరత్ కారి కసంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న క్రీడ్‌ఎస్టేట్ కార్మికులు సానుభూతిగా ఈ బందుకు పిలుపు నిచ్చారు.

శ్రీ కాకుళం లోక్‌సభ సీటుకు శ్రీ రంగా పోటీ

రాష్ట్రస్వతంత్రపార్టీఆమోదం

విజయవాడ, మార్చి 5

శ్రీకాకుళం లోక్‌సభ స్థానానికి రానున్న ఉపఎన్నికలలో శ్రీ ఎన్. జి. రంగా పోటీ చేయాలని కేంద్ర పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయాన్ని అభినందిస్తూ నేడిక్కడ జరిగిన రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం, రాష్ట్ర పార్టీ పార్లమెంటరీబోర్డు సమావేశాలు సంయుక్తంగా తీర్మానించాయి.

ఈ నియోజకవర్గంనుండి ఎన్నికైన శ్రీ లచ్చన్న రాజీనామా చేస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ, ఉపఎన్నికలలో శ్రీ రంగాకు అఖండ విజయాన్ని చేకూర్చాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ సలుపరకాలైన అవినీతికర పద్ధతులను అనుసరించిందని విమర్శిస్తూ మరొక తీర్మానాన్ని ఆమోదిస్తూ, ఎన్నికలు సక్రమ వాతావరణంలో జరగడానికిగాను అధికారంలోవున్న పార్టీ ఎన్నికలకు 3 నెలల ముందుగా రాజీనామా చేయాలని కోరుతూ తీర్మానించింది.

స్వతంత్రపార్టీ శాసనసభా పక్షనాయకుడుగా శ్రీ లచ్చన్న ఎన్నిక

రాష్ట్ర శాసనసభలో స్వతంత్ర పార్టీ పక్ష నాయకుడుగా శ్రీ గౌరు లచ్చన్నను స్వతంత్రపార్టీకి చెందిన శాసన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరు నేటి సాయంత్రం 2 గంటలకు యిక్కడ రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యాలయంలో శ్రీ ఏ. రాజగోపాలనాయుడు అధ్యక్షతన సమావేశమయ్యారు.

మొసాదిక్ మృతి

ఇరాన్ మాజీ ప్రధాని

తెహరాన్, మార్చి 5

ఇరాన్ మాజీ ప్రధాని డాక్టర్ సులాం మొహ్మద్ మొసాదిక్ 85 సంవత్సరాలు పైబడిన వయస్సులో యీ రోజు తెల్లవారుజామున ఒక ఆసుపత్రిలో మృతిచెందారు.

బ్రిటిష్ గుత్తపెట్టుబడి వర్గాల జోక్యాలను లెక్కచేయకుండా 1951 లో యీయన తమ దేశంలోని బ్రిటిష్ వలుపు సరిత్రసును (ఆంగ్లో-యిరానియన్ ఆయిల్ కంపెనీ) జాతీయం చేశారు. ఈ సాహసోపేతమైన చర్య ప్రపంచ మంతటా ఆయనకు గొప్ప పేరు తెచ్చి పెట్టింది. అయితే, దేశీయ ప్రతిపక్ష వర్గాలు, విదేశీ గుత్త సంస్థలు కలసి యిరాన్‌లో పెద్ద తిరుగుబాటు అంతటి సంక్షోభాన్ని సృష్టించి కొద్ది రోజులకే ఆయనను పదవీచ్యుతుణ్ణి గావించాయి. 1958 నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా వుంటున్నారు.

ఒక నెలరోజుల క్రితం ఆయన కన్సర్ వ్యాధి సంబంధంగా శస్త్రం చేశారు. మూడు రోజులబట్టి ఆయన పరిస్థితి విషమంగావుంది. నృపాలేని స్థితిలో వున్నారు. అదే స్థితిలో యీరోజు తెల్లవారు జామున శాశ్వతంగా కన్నుమూశారు.

మొసాదిక్ తుదిశ్వాసను పెద్ద వైద్యులు, ఆయన అంతిమ సమయంలో తండ్రివద్ద వున్నారు.

మొసాదిక్ ఒక సుప్రసిద్ధ పర్షియన్ భూస్వామిక కుటుంబంలో జన్మించారు. అయినా అభ్యుదయ భావాలతో ఆయన తమ దేశంలోని అతివాద టుడే పార్టీలో చేరారు. దానికి నాయకత్వం వహించారు.

1951 ఏప్రిల్ 21 వ తేదీన ఆయన ప్రధానమంత్రి పదవి స్వీకరించారు. అమరు నటి రోజునే దేశపాలకుడు రాజు షాను ఒప్పించి విదేశీ నూనె కంపెనీల జాతీయకరణ శాసనం చేయించారు.

అంతటితో బ్రిటిష్ గుత్తవర్గాలు ఆయన మీద కత్తిగట్టి ఆయనను పదవీభ్రష్టుణ్ణిచేసే వరకు నిద్రపోలేదు.

మద్రాస్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఆర్. వెంకట్రామన్

మద్రాసు, మార్చి 5

మద్రాసు రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీకి నాయకుడుగా శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడు ఎన్నికైనారు. ఈయన లోగడ రాష్ట్ర పరిశ్రమల మంత్రిగా వుండేవారు.

బీహార్ ప్రభుత్వంలో చేరడానికి పి.యస్.పి. నిర్ణయం

పాట్నా, మార్చి 5

బీహారులోని కాంగ్రెసేతర ప్రభుత్వంలో చేరడానికి బీహార్ రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ నిర్ణయించింది.

దీనికి అనుమతి యివ్వవలసిందిగా జాతీయ కార్యవర్గాన్ని కోరుతూ రాష్ట్ర ప్ర. సో. పార్టీ కార్యవర్గం నిన్న తీర్మానించింది.

బీహార్ ప్రజాసోషలిస్టు శాసనసభా పక్ష నాయకులుగా శాసనసభ్యులు శ్రీ బసవన్ నిర్ణయాన్ని ఎన్నుకున్నారు.

పత్రికలపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదులు

నిబంధనలు తయారీ

న్యూఢిల్లీ, మార్చి 5

పాత్రికేయ నీతి, నియమాలకు విరుద్ధంగా ప్రచురించిన వత్తికలపైన ప్రజలు ఫిర్యాదు చేయడానికి అనుసరించవలసి నిబంధనలను ప్రెస్ కౌన్సిల్ నేడు రూపొందించింది.

అలాంటి పత్రికలపై ప్రెస్‌కౌన్సిల్ ముందు ఎవరైనా, కేసు పెట్టవచ్చు. అందుకు రుసుం చెల్లించనవసరం లేదు. అయితే, అలాంటి కేసులు పెట్టడానికి ముందు కేసులు పెట్టేవారు. ఆ పత్రిక సంపాదకులకు లేఖలు రాయాలి. కేసులకు సంబంధించిన వ్యవహారం కోర్టులముందు లేదని స్పష్టంగా ప్రకటించాలని ప్రెస్‌కౌన్సిల్ నేడు రూపొందించిన నిబంధనలలో స్పష్టపర్చారు.

ఉత్తరప్రదేశ్‌లో ప్రతిపక్ష ఐక్యశాసనసభాపార్టీఏర్పాటు

కమ్యూనిస్టునాయకులు శ్రీ జెడ్. ఎ. అహ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశ నిర్ణయం

లక్నో, మార్చి 5

ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభలోని వివిధ కాంగ్రెసేతర పార్టీల నాయకులు, పలువురు ఇండిపెండెంట్ సభ్యులు కలసి నేడు "ఐక్య శాసనసభా పార్టీ"ని ఏర్పాటు చేశారు. కాంగ్రెసేతర ప్రభుత్వ స్థాపనకు నిశ్చయాన్ని గైకొన్నారు.

కమ్యూనిస్టుపార్టీ, యస్. యస్. పి. జనసంఘ్, స్వతంత్రపార్టీ, పి. యస్. పి. రిపబ్లికన్‌పార్టీల ప్రతినిధులు, కొందరు ఇండిపెండెంట్ సభ్యులు 2 గంటలపాటు సమావేశమై "ఐక్యశాసనసభా పార్టీ"ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలోని మాజీ కమ్యూనిస్టు నాయకులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు అయిన డాక్టర్ జెడ్. ఎ. అహ్మద్ అధ్యక్షత వహించారు.

సమావేశానంతరం డాక్టర్ జెడ్. ఎ. అహ్మద్ పత్రికలవారితో ప్రసంగిస్తూ అసెంబ్లీలోని కాంగ్రెసేతర రాజకీయ పార్టీలకు చెందిన శాసనసభ్యులు 215 మంది, 27 మంది ఇండిపెండెంట్ సభ్యులు ఈ ఐక్య శాసన సభా పార్టీలో ఉన్నారని చెప్పారు

ఇండిపెండెంట్ సభ్యులు ఇండిపెండెంట్ పక్షంగా ఏర్పాటయ్యారనీ, ఆ పక్షం నేడు ఏర్పాటయిన ఐక్య శాసనసభా పార్టీలో చేరిందని ఆయన చెప్పారు.

కాంగ్రెసేతర పార్టీల, ఇండిపెండెంట్, పక్షం ప్రతినిధులు రేపు రాష్ట్ర గవర్నర్‌ను కలుసుకొని తమ ఐక్య శాసనసభా పార్టీలోని సభ్యుల జాబితాను సమర్పిస్తామని రాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకులు శ్రీమాధవ్ ప్రసాద్ త్రిపాఠి పత్రికా విలేకరులతో చెప్పారు.

ఇటీవల యస్. యస్. పి. జనసంఘం పార్టీల ప్రతినిధులు రాష్ట్రగవర్నర్‌ను కలుసుకొని కాంగ్రెసేతర ప్రభుత్వ స్థాపన విశ్వయాన్ని తెలియజేశారనీ, అసెంబ్లీలోగు రింపబడిన పార్టీల నాయకులు వారి రాష్ట్ర నాయకుల అంగీకారాన్ని, ప్రతి ఒక్క ఇండిపెండెంట్ అంగీకారాన్ని, తనకు సమర్పించిన అనంతరం తమ నిర్ణయాన్ని పరిశీలిస్తానని గవర్నర్ హామీ యిచ్చారనీ, కనుక అంగీకారపత్రాలను గవర్నర్‌కు రేపుసమర్పిస్తామని శ్రీ మాధవప్రసాద్ త్రిపాఠీ చెప్పారు.

ఐక్య శాసనసభా పార్టీ నాయకుని రేపు గాని లేక ఆలస్యపరితే రోజునగాని ఎన్నుకుంటామని ఆయన చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడిన ఎక్కడో అది అమలు జరపవలసిన కనీస కార్యక్రమాన్ని గురించి చర్చించేందుకు ఐక్య శాసనసభా పార్టీలోని వివిధ పార్టీల ప్రతినిధులు రేపేక్కడ సమావేశమై చర్చించి దానికి తుదిరూపమిస్తారని ఆయన చెప్పారు.

నూతనంగా అసెంబ్లీకి ఎన్నికయిన 37 మంది ఇండిపెండెంట్లో 24 మంది నేడిక్కడ ఇండిపెండెంటు పక్షంగా ఏర్పడ్డారు. ఈ సమావేశానికి మాజీ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ హరీష్‌చంద్ర అధ్యక్షత వహించారు.

ఒరిస్సాలో మార్చి 8 న మిశ్రమ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్, మార్చి 5

ఒరిస్సాలో స్వతంత్ర - జనకాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు స్వతంత్ర - జనకాంగ్రెస్ ఉమ్మడి శాసన సభాపక్ష నాయకులు శ్రీ రాజేంద్ర నారాయణ్ సింగ్‌దేవ్‌ను రాష్ట్ర గవర్నర్ డాక్టర్ ఎ. ఎన్. జోస్షి రేపు ఆహ్వానించగలరని తెలుస్తున్నది.

రాష్ట్ర శాసనసభ స్వతంత్ర-జనకాంగ్రెస్ మిశ్రమ పక్షానికి నాయకునిగా ఎన్నికైనానని ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగల స్థితిలో వున్నానని శ్రీ సింగ్‌దేవ్ గవర్నర్‌కు నేటి సాయంత్రం ఒక లేఖను పంపారు.

శాసనసభ స్వతంత్ర-జనకాంగ్రెస్ సంకీర్ణ పార్టీ రేపు ఉదయం పదిగంటలకు సమావేశమౌతుంది.

రాష్ట్రంలో ఏర్పడనున్న సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పదవిని స్వీకరించనున్న జనకాంగ్రెస్‌నాయకులు శ్రీపవిత్ర మోహన్ ప్రధాన్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మార్చి 8 సాయంత్రం 2 గంటలకు నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయగలదని అన్నారు.

నూతన మంత్రివర్గంలో 10 మంది మంత్రులు, అయిదుగురు ఉపమంత్రులు ఉంటారని, వారిలో ఆర్గురు మంత్రులు స్వతంత్ర పార్టీకి చెందిన వారు, నల్గురు మంత్రులు జన కాంగ్రెస్‌కు చెందిన వారు వుంటారని ఆయన చెప్పారు.

అలాగే ముగ్గురు స్వతంత్రపార్టీకి చెందిన ఉప మంత్రులు ఇద్దరు జన కాంగ్రెసుకు చెందిన ఉప మంత్రులు ఉంటారని చెప్పారు.

సంకీర్ణ ప్రభుత్వంలో చేరమని కోరుతూ పి. యస్. పి. తో సంప్రదింపులు కొనసాగిస్తున్నామని తెల్పారు అయితే తమ అభ్యర్థనను పి. యస్. పి. ఇంకా సమూహ సంఖ్యపై లేదని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ సింగ్‌దేవ్ నేటి ఉదయం జనకాంగ్రెస్ నాయకులు శ్రీ హరేకృష్ణ మెహతాబ్‌ను కలుసుకొని జనాంతిక చర్చలు జరిపారు.

స్వతంత్రపార్టీ, జన, కాంగ్రెస్ శాసన సభా పార్టీలనిపిలిచి సమావేశమై శాసన సభలో తమ తమ పక్షాల కార్యనిర్వహణలను ఎన్నుకున్నారు.

స్వత

"డిక్సన్ స్లాటెడ్ ఏంగిల్"

మానవుడు గుహల్లో నివసించే ఆటవిక దశనుండి అంతరిక్షయాన దశకు ఎలా పురోగమించాడో బొంబాయిలోని "కాల గమనం" అనే ప్రదర్శన చిత్రిస్తున్నది.

యుగాలు గడిచేకొద్దీ మానవుడు సాధించిన పురోగతిని, ముఖ్యంగా శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశ అభివృద్ధిని సూచించేందుకై ఈ ప్రదర్శనలో కాటన్ తంత్రమండలం రాకెట్ నమూనాను, దాని ప్రయోగించే వేదిక నమూనాను తయారుచేసి వుంచారు.

ఆకలు రాకెటూ, ప్రయోగవేదిక ఎంత పరిమాణం గలవో ఈ నమూనాలూ అంత పరిమాణం గలవి.

రాకెట్ ప్రయోగవేదిక ఎత్తు 40 అడుగులు దీన్ని బలమైన ఉక్కుతో పాలాస్వల్ప వ్యవధిలో నిర్మించవలసి వచ్చింది. ప్రపంచంలోకెల్లా శ్రేష్ఠమైన బలమైన స్లాటెడ్ ఏంగిల్ అయిన డిక్సన్ ఒక్కటి ఈ అవసరాలను తీర్చగలిగింది నిర్మించవలసిన పదంత్రం ఇంత బ్రహ్మాండమైన దయినప్పటికీ డిక్సన్ వల్లుడు మనుషులతో రెండు రోజులలోనే ప్రయోగవేదికను నిర్మించింది. ప్రపంచంలో ఇంతవరకు భారతదేశంలో నిర్మించబడిన స్లాటెడ్ ఏంగిల్ నిర్మాణాలలో ఇది పెద్దది. ఇది ఒకవిధంగా భారతదేశ పారిశ్రామిక శక్తియువోగతికి చిహ్నం.

ఇంతేకాదు ఈ నిర్మాణాన్ని ఇంత త్వరగానూ పడిదీసి ఆ నాడుగిని ఇతర ప్రయోజనాలకు ఉదాహరణకు స్కూల్ షెడ్లు మొదలగు వాటి నిర్మాణానికి ఉపయోగించుకోవచ్చు. డిక్సన్ స్లాటెడ్ ఏంగిల్ భారతదేశంలో వల్లర్ నాటెడ్ ఏంగిల్స్ లిమిటెడ్ చే తయారు చే ఇబడి "వల్లర్, డిక్సన్ అండ్ కో లిమిటెడ్, బొంబాయి"చే విక్రయింప బడుతున్నది.

తంతి తపాల శాఖ

1967 - 8 వ సంవత్సరమునకు విజయవాడ ఇంజనీరింగ్ డివిజన్‌లోని తంతి - తపాలా భవనమునకు రూ. 5,000/- లు విలువగల చిన్నవి, మరియు సాంవత్సరిక రిపేర్లు చేయుటకు రాష్ట్ర పి. డబ్ల్యు. డి. లేదా, సి. పి. డబ్ల్యు. డి. లేదా, యు. ఇ. యస్. రైల్వేలు, రోడ్డు మరియు, భవనములకు రాష్ట్ర ప్రభుత్వముచే గుర్తింపబడిన కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండరు భారతదేశ అధ్యక్షుల తరపున కోరబడుచున్నవి.

టెండరు ఫారములు మరియు యితర కంట్రాక్టు డాక్యుమెంట్లను ఒక్కొక్కదానికి రు. 5/- లు వ్యక్తిగతముగానగాని లేదా మనీ ఆర్డరు ద్వారాగాని చెల్లించి డివిజనల్ ఇంజనీరు, ఇబ్రిగాడ్ వారినుండి 10-3-1967 సాయంత్రం 3 గంటలవరకు పొందవచ్చును. ఆంధ్రా సర్కిలులోని గజెటెడ్ ఆఫీసర్లు లేదా డివిజనల్ అక్కౌంటెంట్లు మరియు ఆఫీసులలోని సర్వాధికారులకు దగ్గర బంధువులైన కంట్రాక్టర్ల టెండర్లు అనుమతింపబడవు.

DA- (631) 66

ఎలక్ట్రిషియన్ కావలెను

విశాఖపట్టణం, ఆంధ్రమెడికల్‌కాలేజీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. స్కేలు రు. 100-4-120- మరియు 5-150 మామూలు అలవెన్సులు.

అర్హతలు:

హాస్పిటల్‌లో ఉపయోగించు ఎలక్ట్రికల్ అపరేటస్‌తో కనీసం ఒక సంవత్సరము కాలము తక్కువకాని అనుభవముకల్గి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లొమా కలిగివుండాలి.

వయస్సు : 25 సంవత్సరములు పూర్తిచేసి యుండవలయును.

దరఖాస్తులు, కావలసిన టైటా కాపీలతో సహా 20-3-1967 నాటికి లేదా ఆ మునుపుగాని యీ ఆఫీసుకు చేరునట్లు పంపాలి.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర మెడికల్ కాలేజీ,
విశాఖపట్టణం.

వర్తమాన పరిణామాలకు మార్గదర్శిని

1. వర్తమాన వైరుధ్యాలు, చోదక శక్తులు — పేజీలు 36 రు. 0-20
2. చరిత్ర నేర్పిన గుణపాఠాలు — 44 — 0-20
3. మార్క్సిజం-లెనినిజం-కమ్యూనిస్టుపార్టీ ఐక్యత — 25 — 0-20

పోస్టేజి. అదనం ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైదరాబాద్

ADMARK

వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, మార్చి 6

విజయవాడ రీజనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన వుత్పత్తి దారులనుండి కొనుగోలుచేసిన 4-3-67 నాటి బోకుధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.)

ధాన్యం		75 కి. 100 కి
నంబర్లు : విజయవాడ	రు.	37-13 49-50
" కాకినాడ		37-13 49-50
" చిత్తూరు		— —
అక్కుళ్ళు : విజయవాడ		31-13 41-50
" తాడేపల్లిగూడెం		31-13 41-50
" కాకినాడ		31-13 41-50
" ఆముదాల వలస		— —
సన్న కృష్ణకాటుకలు :		
తాడేపల్లిగూడెం		34-13 45-50
సన్నాలు : ఆముదాలవలస		— —
మొలకొలుపులు : నెల్లూరు		37-13 49-50
మిల్లుబియ్యం		100 కి
నెంబర్లు : విజయవాడ		78-02
" కాకినాడ	"	78-02
అక్కుళ్ళు : విజయవాడ	కొత్తవి	65-82
" తాడేపల్లి గూడెం	"	65-82
" కాకినాడ	"	65-82
" ఆముదాల వలస		—
సన్న కృష్ణకాటుకలు :		
తాడేపల్లిగూడెం		71-93
నంబర్లు : చిత్తూరు		—
సన్నాలు : ఆముదాలవలస		—
మొలకొలుపులు : నెల్లూరు		78-02
పేరుశనగ		
కాయలు : విజయవాడ		150-00
" నంద్యాల		710-00
" ఆదోని		180-75
" విజయనగరం		160-00
పప్పు : విజయవాడ		215-00
" నంద్యాల		223-00
" ఆదోని		221-00
" విజయనగరం		233-33
నూనె : విజయవాడ		452-10
" నంద్యాల		455-00
" ఆదోని		455-00
" విజయనగరం		464-44
అపరాలు		
కందులు : విజయవాడ		95-00
" గుంటూరు		95-00
" ఆముదాలవలస		—
మినుములు : విజయవాడ		140-00
" గుంటూరు		145 00
" ఆముదాలవలస		108-00
" విశాఖపట్నం		—
పెసలు : విజయవాడ		119-00
" గుంటూరు		120-00
" ఆముదాలవలస		102-00
శనగలు : విజయవాడ		143-00
జొన్నలు		
అనంతపురం	తెల్లవి	61-21
నంద్యాల	పచ్చవి	51-30
బెల్లం		
తునిలో	1 వ రకం	114-00
"	3 వ రకం	90-00
హిందూపురంలో	1 వ రకం	120-00
"	3 వ రకం	105-00
చిత్తూరు	1 వ రకం	97-50
"	3 వ రకం	72-50
అనకాపల్లిలో	1 వ రకం	99-00
"	3 వ రకం	84-00
తాడేపల్లిగూడెం	1 వ రకం	114-00
	2 వ రకం	96-00
జీడిపప్పు		
వేటపాలెం	అమెరికన్ రకం	1091-81
"	ఇండియన్	990-90
"	బద్దలు	822-72
"	ముక్కలు	640-90
మిర్చి		
జి. 2. ఒకటవ రకం	గుంటూరు	330-00
జి. రెండవ రకం	"	370-00
జి. వ2 రకం 2. వర్క		—
నెయ్యి		
	వల్లూరు	దేశవాళి
ఒంగోలులో		840-00
గుంటూరు	840-00	850-00
కొబ్బరికాయలు		
(వెయ్యింటికి ధరలు)	కొత్తవి :	పాతవి
విజయవాడ :	450-00	—
రాజమండ్రి	400-00	—
వాలకొల్లు :	8 0-00	400-00

రేడియో

బుధవారం — మార్చి 8

శక 1888 ★ ఫాల్గుణ : 16

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉదయం : 6-00 వందేమాతరం. శుభోదయం-ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం.వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 బజారుధరలు; 6-55 విరామ సంగీతం; 7-00 తె. వా; 7-15 హై. వలె; 7-45 హిందీ పాఠము; 8-00 ఆం.వా; 8-15 హిం. వా; 8-30 హై.వలె; 9-00 ప్రసారసమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు; 12-05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 హై. రిలే; 1-30 ఆం. వా; 1-40 హిం.వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 హై. రిలే; 6-00 ఆం; వా; 6-05 ప్రాం. వా; 6-15 వాద్య బృందం; 6-25 ముఖ్యప్రకటనలు; 6-30 వంటచిట్కాలు; 7-00 తె. వా; 7-15 హై.రిలే; 7 30 'తలప్రాణం తోకకు వచ్చింది' ఉద్యోగ సంపాదన - ప్రసంగం; 7-40 శ్రీ నెలపాటు; 7-45 లలిత సంగీతం; 8-00 నాటిక; 8-30 చిత్ర తరంగిణి; 9-00 ఆం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 ఢిల్లీ నుండి రిలే; 10-30 ఆం. వా; 10-35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-00 వందేమాతరం-మంగళ ధ్వని; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా; 7-15 షేక్ సుధాన్ సాహెబ్ క్లారినెట్; 7-45 కాస్త్రీయ సంగీత్; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 సితార్; 9-00 ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు - ఉర్దూ; 12-05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 మహిళా సమాజం; 1-30 ఆం. వా; 1-40 చిత్ర ఖిల్ నే; 1-50 తె. వా; 2-00 లలిత సంగీత్; 2-10 ఉ.వా 2-20 కన్నడపాటలు; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 పద్యపఠనం; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా; 6-15 ప్రాం. వా - ఉర్దూ (హైదరాబాద్ - కడపలకు మాత్రమే); 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 వ్యావసాయిక విషయాలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-30 భారత దర్శనం; 7-35 చిత్రసీమ; 7-45 కాలప్రక్రం. జరుగుతున్న సంఘటనలు - ప్రసంగం; 7-55 విరామ సంగీతం; 8-00 నాటిక; 8-30 చిత్రసీమ 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 జాతీయ కార్యక్రమం; 9-45 సంగీత కిరణ; 10-00 ఉర్దూ కార్యక్రమం; 10-30 ఆం. వా; 10-35 హిం. వా; 10-40 జనగణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలోసైకిళ్లు)

సా॥ 5-30 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రం

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసైకిళ్లు)

సా॥ 5-30 నుండి రా॥ 10 40 వరకు

89.42 మీ (3355 కిలోసైకిళ్లు)

(హైదరాబాద్ మాత్రమే)

6.00 హై. ఎ. వలె; 7.45 సమాప్తి;

42.02 మీ (6120 కిలోసైకిళ్లు)

8.00 హై ఎ. వలె; 9.00 సమాప్తి.

42 02 మీ (7140 కిలోసైకిళ్లు)

(హైదరాబాద్ మాత్రమే)

11.45 శ్యామగాన కీర్తనలు; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 హై. ఎ. వలె; 2-10 గానమధుర; 2.20 హై. ఎ. వలె; 2-30 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసైకిళ్లు)

సాయంత్రం: 5-30 హై.ఎ. వలె; 7.00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 9-15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9-30 హై. ఎ.వలె; 8-45 క్లారినెట్; 10-30 హై. ఎ. వలె; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 6-40 ఆం.వా; 6-45 పిరామసంగీతం; 7.00 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 అహింసయిన్ కురళ్; 8-00 ఆం.వా; 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం; 11-55 ప్రాంతీయ శెయిదిగళ్; 1-00 ఆంగ్లం 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

(5-30 నుండి 6-40 వరకు 60.98 మీ. గూడా)

సాయంత్రం.5-30 ఆంగ్లం; 6-00ఆంవా. 6-05 ప్రాంతీయ శెయిదిగళ్; 6-20 వాతావరణాభూదన - స్థానిక ప్రకటనలు. 6-45 వయొలిన్; 7-00 తె. వా; 7-15 చిత్రగానం; 7-30 విశ్వవిద్యాలయాలకు; 8-00 షష్టిపూర్తి నాటిక; 8-30 వాద్యగోష్ఠి; 9-00 ఆం. వా; 9-15 వార్తలు; 9-20 విరామసంగీతం; 9-30 జాతీయ కార్యక్రమం; 9-45 వాద్యసంగీతం; 10-30 ఆం. వా; 10-35 జనగణ మన - ప్రసార సమాప్తి.

మార్క్సిస్టుల ధోరణి

(2 వ పేజీ తరువాయి)

ఈ విషయాన్ని అంగీకరిస్తున్నాం. అన్ని సీట్లకు పరస్పర పోటీ లేకపోతే కమ్యూనిస్టుపార్టీ వుద్యమానికి గుండెకాయవంటి నల్లగొండజిల్లాలో కాంగ్రెస్‌కు, 9 అసెంబ్లీ స్థానాలు రెండు పార్లమెంటు స్థానాలు పోయేవి కావు.

ఖమ్మం జిల్లాలో

భద్రాచలం, పాల్వంచ, ఇల్లెందు. స్థానాలలో ఏ రెండిటైనా కమ్యూనిస్టు పార్టీకి వదిలి బూర్గంపాడు, ఖమ్మం, పాలేరు, మధిరసీట్లు, ఖమ్మం పార్లమెంటుకూడ మార్క్సిస్టు పార్టీయే పోటీ చేయవచ్చునని ప్రతిపాదించాం. కమ్యూనిస్టు పార్టీ ఏనాడూ కోరని బూర్గంపాడు, మధిరసీట్లు పార్టీకి వదులుకున్నాము.

ఎన్నికల పరిణామాలు చూచినప్పుడు పాల్వంచలో రెండు పార్టీలకు సమానమైన సీట్లు వచ్చాయి. ఇల్లెందులో కాంగ్రెసు తరువాత రెండవ స్థానాన్ని కమ్యూనిస్టుపార్టీ పొందింది. భద్రాచలంలో కమ్యూనిస్టువార్డీ 3 వ వంతు బలాన్ని కలిగివున్నదని రుజువు చేసుకున్నది. కమ్యూనిస్టుపార్టీ అడిగిన రెండు సీట్లు అంగీకరించి వుంటే మార్క్సిస్టుపార్టీకే జిల్లా మొత్తంమీద ఎక్కువ లాభంకలిగి వుండేది.

మెదక్ జిల్లాలో

మెదక్‌స్థానానికి మార్క్సిస్టుపార్టీ పోటీ చేయాలనీ, సిద్దిపేట, నర్సాపురం సీట్లు కమ్యూనిస్టుపార్టీ పోటీ చేయాలని సూచించాము. సిద్దిపేటలేనిదే ఏరాజీకి అంగీకరించమని సంప్రతింపులను భగ్నం చేశారు.

ఫలితాలు ఏమి రుజువు చేశాయి. మార్క్సిస్టుపార్టీ సిద్దిపేట, నర్సాపురం రెంటిలోనూ పోటీచేసి డిపాజిట్లు పోగొట్టుకున్నది. మెదక్‌లో రెండుపార్టీలకు డిపాజిట్లు పోయాయి.

వరంగల్

జిల్లాలో జనగాం, ములుగు, మానుకోట సీట్లలో తగాదా ఏర్పడింది. భద్రాచలం పార్లమెంటు మార్క్సిస్టుపార్టీ, సిద్దిపేట పార్లమెంటు కమ్యూనిస్టుపార్టీ పోటీ చేయాలని సూచించాము. పార్లమెంటు స్థానాల విషయం అంగీకరించి, జనగాం, ములుగు, మెదక్ జిల్లాలోని సిద్దిపేట తమకు వదలాలన్నారు. జనగాం, ములుగు వారికివ్వడానికి అంగీకరించినా, సిద్దిపేట లేనిదే ఆ ప్రతిపాదన అంగీకరించేది లేదన్నాము.

వరంగల్‌జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ వెరియాల, మానుకోట స్థానాలను గెల్చుకున్నది. మార్క్సిస్టుపార్టికి ఈ జిల్లాలో యే స్థానమూ రాలేదు.

జిల్లాల వారీగా పైన పేర్కొన్న వివరాలు పరిశీలించి నప్పుడు ఆనంతపురం జిల్లాలోనూ, నల్గొండజిల్లా మిర్యాలగూడా సీటు విషయంలోనూ, కమ్యూనిస్టు పార్టీ అంచనాలు తప్పని రుజువయ్యాయి. పోతే మిగతా అన్ని జిల్లాలలోనూ, అన్ని తగాదా సీట్ల విషయంలోనూ కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదనలు సత్ఫలమని ఎన్నికల ఫలితాలు కూడ రుజువు చేశాయి. ఈ సత్యాన్ని యిప్పటైనా అంగీకరించక తలక్రిందులుగా వాదించడం అర్థరహితం. అట్టి వాదనలు ఎవరినీ తప్పు త్రోవ పట్టించలేవు. ఆత్మవంచనకు మాత్రమే దారితీస్తాయి. బాధ్యతగల ఏ రాజకీయ పార్టీ కూడ అవలంబించవలసిన వైఖరి అది కానేకాదు.

ఫలితాల పరిశీలన

ఎన్నికల ఫలితాలను మొత్తంగా పరిశీలిస్తే కాంగ్రెసుకు 1962 కంటే వచ్చిన వోట్ల శాతం పడిపోయింది. 1962 లో పోలయిన వోట్లలో నూటికి 47 వంతులు కాంగ్రెసుకు లాగా, 1967 ఎన్నికలలో నూటికి 45 వంతులే వచ్చాయి. 1962 లో కాంగ్రెసు టిక్కట్టుపై 179 స్థానాలు సంపాదిస్తే 1967 లో వచ్చినవి 165 మాత్రమే, స్వతంత్రపార్టీ తన బలాన్ని పెంచుకోగలిగింది. జనసంఘం మొదటి సారిగా అసెంబ్లీలో 3 స్థానాలు సంపాదించుకొన్నది. 1962 లో కమ్యూనిస్టుపార్టీకి మొత్తం పోలయిన వోట్లలో నూటికి 19.53 వంతులు వచ్చాయి. 63 అసెంబ్లీ స్థానాలను, 7 పార్లమెంటు స్థానాలను సంపాదించుకున్నది. కాగా ఈ ఎన్నికలలో అసెంబ్లీ స్థానాలలో కమ్యూనిస్టు పార్టీకి మొత్తం పోలయిన ఓటలో నూటికి 7.5 వంతులు మార్క్సిస్టుపార్టీకి 7.8 వంతులు మాత్రమే వచ్చాయి. పార్లమెంటు ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీకి మొత్తం పోలయిన వోట్లలో 10.8 వంతులు, మార్క్సిస్టుపార్టీకి 6.5 వంతులు వోట్లు వచ్చాయి. కమ్యూనిస్టుపార్టీకి 10 అసెంబ్లీ స్థానాలు ఒక పార్లమెంటు స్థానం మార్క్సిస్టుపార్టీకి 9 అసెంబ్లీ స్థానాలు మాత్రమేవచ్చాయి. 1962లో ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం సంపాదించుకున్న స్థానాలలో 34 అసెంబ్లీ స్థానాలను 6 పార్లమెంటు స్థానాలను కాంగ్రెసుకు కోల్పోవడం జరిగింది. కాంగ్రెసులో తీవ్రమైన ముఠాతగాదాలు బలిదానాలను వినియోగించుకోలేక పోయామనేది స్పష్టం.

దేశ మొత్తం మీద కాంగ్రెసు దాపు దెబ్బ తగిలింది. కేవలం ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసుకు అట్టి దెబ్బ తగలకపోవడానికి కారణం, కాంగ్రెసు తరువాత ప్రధాన బలం కలిగి రాష్ట్ర వ్యాపిత వార్తాపత్రికను కమ్యూనిస్టుపార్టీ చేరివుండడమే. దీనికితోడు ఎన్నికలలో కనీస నష్టుబట్టలను మాత్రమే మార్క్సిస్టుపార్టీ ముందుగా నిరాకరించింది. కాంగ్రెసుకు వ్యతిరేకంగా జరగవలసిన ఎన్నికల పోరాటాన్ని కమ్యూనిస్టుపార్టీ పైకి త్రిప్పింది. కమ్యూనిస్టుపార్టీని ఆంధ్ర దేశంలో తుడిచిపెట్టేస్తామని చెప్పుతూ కమ్యూనిస్టు పార్టీ ఎనాయకులైన వానరకాల దుష్టప్రచారాన్ని పెరుగుతున్న కొనసాగించింది.

ఉభయ పార్టీలు కలిసి, ఇతర ప్రజాస్వామిక పక్షాలను, శక్తులను కలుపుకొని కాంగ్రెసును సమైక్యంగా ఎదుర్కొనడం గాక, ఎన్నికల రంగాన్ని ఉభయ పార్టీలు పరస్పర బలాబలాల పోటీగా మార్చడం జరిగింది.

కమ్యూనిస్టు పార్టీ చీలికతోనే నిరాశ, నిస్పృహలో పడిపోయిన ప్రజానీకానికి కనీసం ఎన్నికలలోనైనా ఈ రెండుపార్టీలు ఐక్యంగా పోరాడాలని కోరిన ప్రజానీకానికి ఉభయ పార్టీల మధ్య పుట్టిన తీవ్రమైన ఆశాభంగాన్ని నిరాశను కలుగచేసింది. ఈ రెండు పార్టీలు పుట్టిన పడుతూండే ఇక కాంగ్రెసును ఓడించడం సాధ్యంకాదని ప్రజానీకం భావించింది. అందువల్లనే కమ్యూనిస్టు వుద్యమానికి మామూలుగా పడుతున్నవోట్లుమాత్ర కాంగ్రెసు వైపుకు లేదా ఇతర పార్టీలవైపుకు వెళ్ళాయి. కాంగ్రెసు పెద్దఎత్తున డబ్బును రంగంలోకి దించింది. నిరాశ నిస్పృహలలోవున్న పేద ప్రజల వోటును డబ్బుతో కాంగ్రెసు తన వైపుకు త్రిప్పుకో కలిగింది.

ఎన్నికలకు ముందుగా, ఆంధ్ర ప్రదేశ్ బంద్ ఉద్యమం, ఉక్కుఉద్యమం రాష్ట్రవ్యాపిత యస్.డి.వోలసమ్మెలతో మనరాష్ట్రంలోకూడ కాంగ్రెసుకు వ్యతిరేకత ప్రస్ఫుటంగా వెల్లడయింది. రూపాయి మారకం విలువ తగ్గింపువల్ల ధరల పెరుగుదలవల్ల, కాంగ్రెసు ప్రభుత్వ ఇతర ప్రజావ్యతిరేక విధానాలవల్ల ప్రజానీకంలో కాంగ్రెసుపై ద్వేషం ఎల్లెడలా కొట్టొచ్చినట్లుకన్పించింది. కాంగ్రెసు ప్రభుత్వం పోవాలని ప్రజానీకం వాంఛించింది.

కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టుపార్టీల మధ్య ఐక్యత లేకపోవడం. యితర ప్రజాస్వామిక శక్తులతో ఐక్య సంఘటన ఏర్పడకపోవడం, ఎన్నికల పోరాటాన్ని మార్క్సిస్టు పార్టీ ప్రధానంగా ఉభయపార్టీల బలాబలాలను తేల్చుటనే యుద్ధ రంగంగా తయారుచేయడంతో పైన పేర్కొన్న అనుకూల పరిస్థితులను ఉపయోగించుకో లేకపోయామనేది వాస్తవమైన విషయం.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ మధ్య ఐక్యత వుంటే ఉభయపార్టీలు సులువుగా 70, 80 స్థానాలను 10-12 పార్లమెంటు స్థానాలను గెల్చుకోగలిగేవి. అది లేకపోగా పరస్పర సంఘర్షణవల్ల 1962 లో వున్న స్థానాలనుకూడా కోల్పోవడం జరిగింది. కనీసం 1962 లోని స్థానాలను నిలబెట్టుకొన్నా కాంగ్రెసు ఈనాడు 165 స్థానాలు గాక, ఏ 130-135 స్థానాలు మాత్రమే వచ్చి వుండేవి, మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలిగిన మెజారిటీ కాంగ్రెసుకు వుండేదిగాదు, ఇక్కడ కూడ ఏ జనకాంగ్రెసు లాంటిదో ఆసంతృప్తులైన కాంగ్రెసువారితో ఏర్పడివుండేది. రాష్ట్ర రాజకీయాలే మారిన పట్టంలో పడివుండేవి. మార్క్సిస్టుపార్టీ పిడివాద రాజకీయాలు, కమ్యూనిస్టుపార్టీపై గల గుడ్డిద్వేషం, తప్పుడు అంచనాలు, ఎత్తుగడలు ఇటువంటి అవకాశాలను రాకుండా అడ్డుకున్నాయి.

గుణపాఠాలు

ఇప్పుడయినా ఎన్నికల ఫలితాలనుండి సరైన గుణపాఠాలు తీసుకోవాలి. దేశవ్యాపితంగా కాంగ్రెసు తీవ్రమైన దెబ్బతిన్నది, దాని పునాదులు కదిలిపోయింది. ప్రప్రథమంగా అనేక రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి ప్రజలలో కాంగ్రెసు వ్యతిరేకత మరింత పెరుగుతోంది. ప్రజల మనోభావాలలో అనేక మార్పులు వస్తున్నాయి. ఈ తరుణంలో ఆంధ్రదేశంలో ప్రజాతంత్ర ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళాలని కోరే పార్టీలు, పక్షాలపై గురుతర బాధ్యత వుంది. ఎవరి సిద్ధాంతాలను రాజకీయాలను వారు ప్రచారం చేసుకొంటూనే ప్రజా పోరాటాలకు ఐక్యంగా నాయకత్వం వహించి నడపడానికి, ఐక్య ప్రజా వుద్యమాల నిర్మాణానికి పూనుకోవలసి వుంది. ఏ అధ్యక్ష పిడివాదనలతోనో, ఈ ప్రజా వాంఛను అడ్డుకొన్నవారిని ప్రజలు సహించరు, చరిత్ర తన తీర్పు నిస్తుంది. అందువల్ల మార్క్సిస్టుపార్టీ వారిని కాస్త ప్రశాంతంగా ఆలోచించమని కోరుతున్నాం. ప్రజా పోరాటాలలో, ప్రజా సంఘాల నిర్వహణలో ఐక్యంగా పని చేయడం అవసరమని స్పష్టం చేస్తున్నాం.

కమ్యూనిస్టుపార్టీ వరకు ఎన్నికల నుండి సరైన గుణపాఠాలు తీసుకొని ముందుకు సాగడానికి సిద్ధంగావుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజా వుద్యమ పునాదులను విస్తృత పరచుకొంటూ, బలపర్చుకొంటూ కాంగ్రెసు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పీడిత ప్రజానీకాన్ని సమర్థ తరగతి ప్రజలనుసమీకరిస్తూ వారిపోరాటాలలో అగ్ర భాగాన వుంటుంది. (సమాప్తం)

కాంగోపై తిరిగి ఆధిపత్యానికి షోంబే సన్నాహం?

జోహన్స్‌బర్గ్, మార్చి 6

కాంగోపై తిరిగి ఆధిపత్యం సంపాదించడానికి షోంబే వేసిన పథకాన్ని అమలు జరపడానికి 4 వందల మంది దక్షిణాఫ్రికా కిరాయి సైనికులు సిద్ధంగా వున్నారని జోహన్స్‌బర్గ్‌నుండి వెలువడే "సండే ఎక్స్‌ప్రెస్" పత్రిక నిన్న ప్రకటించింది.

అయితే కాంగోపై తాము దాడి జరపడానికి ముందు షోంబే 9 లక్షల రాండ్ల (దాదాపు 94 లక్షల 50 వేల రూపాయలు) దక్షిణాఫ్రికా బ్యాంకులో డిపాజిట్ చేయాలని ఈ కిరాయి సైనిక నాయకులు షోంబే ఏజెంటు అయిన ఒక శ్వేతజాతీయుడితో ప్రలోభపెట్టారని ఆ పత్రిక వెల్లడించింది.

ఈ వార్తపై వ్యాఖ్యానించడానికి షోంబే కనిపించలేదు. అయితే కాంగోలో తిరిగి అధికారం చేపట్టించుకోవడానికి తాను కిరాయి సైనికులను రిక్రూట్ చేస్తున్నట్లు గతంలో వచ్చిన వార్తలను షోంబే నిరాకరించాడు.

హైద్రాబాద్‌లో ఇంటర్ జోన్ టెన్నిస్ పోటీలు

మార్చి 7 వ తేదీన ప్రారంభం

హైదరాబాద్, మార్చి 6

మార్చి 7 వ తేదీనుండి హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న ఇంటర్-జోన్ (సౌత్) టెన్నిస్ పోటీల 'డ్రా' నేటి ఉదయం 11-30 గంటలకు వేలే మైదాన్ క్లబ్‌లో జరిగింది.

ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ ఆసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ మహ్మద్‌హుస్సేన్ టీముల డ్రా వేశారు.

ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ టీములు పాల్గొంటున్నవి.

ఆంధ్రప్రదేశ్, గుజరాత్ టీముల మధ్య జరిగే సింగిల్స్ పోటీ మార్చి 7 వ తేదీ సాయంత్రం 3.30 గంటలకు నికింద్రాబాద్ క్లబ్ టెన్నిస్ ఆటస్థలంలో జరుగుతుంది.

టెన్నిస్‌సింగిల్స్‌లో శ్రీనివాసరావు గెలుపు

సర్కార్ టెన్నిస్ పోటీలలో

కాకినాడ, మార్చి 5

సర్కార్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో యస్. శ్రీనివాసరావు 6-2, 7-5, 6-4 స్కోరుతో బడాక్‌దాస్‌ను ఓడించి సింగిల్స్ టైటిల్‌ను గెలుపొందారు.

శ్రీ శ్రీనివాసరావు నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థి. ఈ పోటీలలో వీరు 3 గ్రూపు ప్రముఖ ఆటగాండ్రను ఓడించారు.

జూనియర్ సింగిల్స్ సెమీఫైనల్.

సుబ్బరాజు 4-6, 6-3, 6-2 స్కోరుతో కామేశ్వరరావును ఓడించారు.

సాయంత్రం జరిగిన మరికొన్ని ఫైనల్స్ పోటీల వివరాలు

పురుషుల డబుల్స్

బడాక్‌దాస్, రాధా రమణులు 6-3, 8-6, 6-4, స్కోరుతో వలాని, తె. గోపాలరావులను ఓడించారు.

వెటరన్స్ డబుల్స్ - జె. వీరభద్రరావు, మోజెస్‌లు 7-5, 6-4, స్కోరుతో రాజు చంద్రరావు, అప్పారావులను ఓడించారు.

జూనియర్స్ సింగిల్స్ - సుబ్బరాజు 6-4, 4-6, 7-5 స్కోరుతో ప్రకాశ్‌ను ఓడించారు.

బహుమతి ప్రధానోత్సవానికి కలెక్టరు శ్రీ ఆనందుల్లాసయిద్, అధ్యక్షతవహించారు. టోర్నమెంటు కమిటీకి ఆయన రు. 500 ఇస్తానని ప్రకటించారు.

ప్ర